

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

శుక్రవారం, 04 జూలై 2025

పేజీలు 13





ధర్మవరంలో పేరు ఎన్నిక గల ఆసుపత్రి అక్రమాల పర్వం

# రోగులతో చెలగాటం

## నిర్లక్ష్యపు వైద్యం..

ప్రాణాలు పోయినా నో "స్పందన"

ధర్మవరంలోని పట్టుగూళ్ల మార్కెట్ కేంద్రానికి సమీపంలో ఉన్న ఒక పేరెన్నిక గల ఓ ప్రైవేట్ హాస్పిటల్. ఈ ఆసుపత్రి ఏర్పాటు చేసిన మొదటిలో రోగుల పట్ల దయా దక్షిణాలు ప్రేమగా చికిత్సలు నిర్వహిస్తూ పదు గురిచే మెప్పించబడ ఆసుపత్రి దీంతో రోగుల సంఖ్య కూడా బాగా పెరిగింది. ఆదాయ సముపార్జన కూడా బాగా పెరిగింది. ఇటువంటి తరుణంలో రోగుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని వారిపై మరింత వాత్సల్యాన్ని ప్రదర్శించాల్సింది పోయి యాజమాన్యంలో నిర్లక్ష్యపు ధోరణి పెరిగిపోయింది.

ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్

### మనకంటే మించిన ఆసుపత్రి లేదు..

ఇక మనల్ని ఎవరు ఏమి చేసుకోలేరు. అన్నంతగా వారిలో అహంతో పాటు రోగుల పట్ల నిర్లక్ష్యపు ధోరణి తో వ్యవహరించడం పరిపాటిగా మారింది. వీటితోపాటు ఆసుపత్రి యాజమాన్యానికి నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తూ రోగుల పట్ల నిర్లక్ష్యపు వైఖరి ప్రదర్శించే పరిస్థితి ఇక్కడ లేకపోలేదు. అంతేకాకుండా యాజమాన్యం వెనక అదృశ్య శక్తులు పుష్కలంగా ఉండడం వల్ల యాజమాన్యానికి కోతికి కల్లు తాపినట్లు వారి వ్యవహార ధోరణిలో మార్పు ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అంతే రోగులతో నిర్లక్ష్యంగా వివరించడమే కాకుండా రోగులకు అందించి చికిత్సలోను బాధ్యతను మరిచి ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో కొందరు తమ బిడ్డల ప్రాణాలను

2లో

వైద్యం వికటించి ఓ చిన్నారి మృతి..

అలస్యంగా వెలుగు చూపిన వైనం

కుటుంబ సభ్యుల బెదిరించి

తొక్కి పెట్టిన యాజమాన్యం

ఉచిత వైద్యం అంటూ దోపిడీపర్వం



## ఒకే మండలంలో ఒకే పేరుతో ఎన్నో గ్రామాలు

**శింగనమల, మేజర్ న్యూస్ :** ఒకే మండలంలో ఒకే పేరుతో ఎన్నో గ్రామాలు ఉండడం శింగనమల మండలానికి అరుదైన గౌరవంగా నిలుస్తోంది. శింగనమల మండలంలో రెండు జలాలపురాలు, రెండు మట్లగొంధి గ్రామాలు,రెండు నరసాపురంలు, నాలుగు పేట గ్రామాలు ఉన్నాయి. పూర్తి వివరాలలోకి వెళితే శింగనమల మండలంలో ఒకే పేరుతో తూర్పు నరసాపురం, పడమర నరసాపురం, చిన్న జలాలపురం, పెద్దజలాలపురం, చిన్నమట్లగొంధి, పెద్దమట్లగొంధి, ఊరిపేరు చివరన పేటతో గోవిందరాయుని పేట, ఆనందరావు పేట, అలంకరాయుని పేట, చక్రాయి పేట గ్రామాలున్నాయి.ఇక ఊరి చివర్లో పల్లితో మదిరే పల్లి,సోదన పల్లి,బందార్ల పల్లి,రాచే పల్లి,గుమ్మే పల్లి,ఏకులనాగే పల్లి, చింతమేకల పల్లి, చీలే పల్లి, ఉల్లికంటి పల్లి,బండమీద పల్లి గ్రామాలున్నాయి. ఇలా అరుదుగా ఉన్న గ్రామాలు శింగనమల మండలంలో నెలకొన్నాయి.


05

**కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం : ఎమ్మెల్యే కందికుంట**

⏮ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విశేష స్పందన

⏮ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ బోర్డు మెంబర్ ముక్తియార్ భాష

**సంక్షేమ పథకాలు అందించి ఆదుకుంటున్న చంద్రబాబు**

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతమ్మకు వివరించిన తాటిచెర్ల గ్రామ ప్రజలు

08

**బిట్ కాయిన్ బిజినెస్‌లో 20 ఇయర్స్ ఇండస్ట్రీ!**

- సైబర్ క్రైమ్ పోలీసుల కళ్ళ ముందే అసలు దొంగ ఆగడాలు
- లబోదిబో మంటున్న లక్షలాదిమంది బాధితులు
- తహసిల్దార్ భార్యను అడ్డంపెట్టి భర్త ఆగడాలు
- ఏమి పట్టనట్లుగా ముఖ్య పాలక" ఉన్నతాధికారులు

04





నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ప్రైవేటు పాఠశాలల భవనాలలోనే వసతి గృహాలు ఏర్పాటు

అన్ని తెలిసినా కూడా ప్రేక్షక పాత్ర వహిస్తున్న సంబంధిత శాఖ అధికారులు

## అనుమతులు నిల్..

# దోచుడు ఫుల్!

ఫీజుల పేరుతో దోచుకోవడమే కాకుండా వసతిగృహాల కోసం కూడా అధిక మొత్తంలో పైసలు వసూల్

03

ఇది గుంతకల్లు పట్టణంలో కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం దందా

సాంఘిక సంక్షేమ శాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకున్నా వసతి గృహాలు దర్జాగా కొనసాగింపు


## నేటి దినపత్రిక సూర్యకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



సాల్మన్ రాజ్, ఎం.పి.డి.ఓ, బుక్కరాయసముద్రం



సుజాత, ఏపీఓ, బుక్కరాయసముద్రం

అక్షర ప్రపంచంలో చురుకైన అక్షరాలతో ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ ప్రభుత్వం పరిష్కరించే పరిష్కారాన్ని ప్రజలకు చేరవేస్తూ.. పత్రికా ప్రపంచంలో అడుగుపెట్టి 18 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని 19వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న **నేటి దినపత్రిక సూర్య** యాజమాన్యానికి వారి సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు. ఈ మా మన పత్రిక మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని అందరి ప్రశంసలు పొందాలని కోరుకుంటూ..

**జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది & ఫీల్డ్ అసిస్టెంట్లు**

## గొర్రెలలో అంతరపరాన్న జీవుల నిర్మూలన కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలం హనిమిరెడ్డిపల్లిలో గొర్రెలలో అంతర పరాన్న జీవుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పశువైద్య డాక్టర్ మంజునాద్ ఆదేశం మేరకు, గ్రామ పశుసహాయకుడు ఎర్రిస్వామి డి వార్మింగ్ మందులను గొర్రెలకు త్రాపించడం జరిగినది. సమయానుకూలంగా పశువులకు డి వార్మింగ్ చేయడం వలన పశువులు అనారోగ్య బారిన పడకుండా ఆరోగ్యంగా వుంటాయి. పశు వైద్యులు తెలిపారు.

## పేదల ఇంటి ముందర వెలగని వీధిలైట్లు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మేజర్ గ్రామపంచాయతీ నందు గత రెండు నెలలుగా వెలుగని వీధిలైట్లు స్థానికంగా చేపల కాలనీ, కొత్త కొట్టాలు, ఇందిరమ్మ కాలనీ, రామ్ నగర్ టౌన్ నందు వీధిలైట్లు వెలగడం లేదు. ప్రస్తుతం వర్షాకాలం మొదలైంది తేమ వలన పాములు, తేళ్లు, రోడ్లపై తిరుగుతుంటాయి కూడా, చీకటిలో నడుచుకుంటూ వెళ్లే వారికి అవి కనపడక వాటిని తొక్కినప్పుడు అవి కరిచి ప్రాణహాని జరిగే ప్రమాదం ఉందని, పంచాయితీ అధికారులు స్పందించి వీధిలైట్లు అమర్చాలని స్థానిక సిపిఐ పట్టణ కార్యదర్శి బషీర్ అహ్మద్ తెలిపారు. విద్యా సంవత్సరం మొదలైనందున ట్యూషన్కు వెళ్లే పిల్లలు మబ్బులో ఇంటికి చేరుకునే సమయంలో ఏమైనా అనర్ధం జరగొచ్చు అని పిల్లల తల్లిదండ్రులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉన్నటువంటి సర్పంచ్ మరియు ప్రస్తుతం అధికారంలో ఉన్న పాలకులు కూడా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనీ వీధిలైట్లను యుద్ధ ప్రాతిపదికన కొత్త లైట్లు బిగించాలని, లేనియెడల ప్రజా సంఘాలను కలుపుకొని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని సిపిఐ పార్టీ నాయకులు తెలిపారు.

### 9న సమ్మెను

## విజయవంతం చేద్దాం

### కార్మిక ప్రజా సంఘాల పిలుపు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా జూలై 9న కార్మిక ప్రజా సంఘాలు ఇచ్చిన పిలుపుని విజయవంతం చేద్దామని సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు యమ్ నాగమణి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని స్థానిక హమాలీ యూనియన్ కార్యాలయం నందు గురువారం సిఐటియు మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9 న దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతోంది. నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, 10 గంటల పని విధానాన్ని, అధిక గంటల పని విధానాన్ని, రాత్రి సమయంలో మహిళల పని చేయు విధానాన్ని రద్దు చేయాలని, వ్యవసాయ రంగంలో నూతన మార్కెట్ విధానాన్ని, అన్ని పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని, రుణాల రద్దు చేయాలని, రైతులకు అన్ని విధాల సహాయం అందించాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలని, 800 రూపాయల రోజుకి కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణ రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ లని బిగించకూడదని వ్యతిరేకించారు.
ప్రజా కార్మికవ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జూలై 9న సమ్మెలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీమన్న, మల్లి, సత్యవతి, సుజాత, శంకరయ్య, నారాయణ స్వామి, ఎర్రిస్వామి. తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు వైద్యం.. రోగులతో చెలగాటం!!

మొదటి పేజీ తరువాయి

సైతం పోగొట్టుకునే పరిస్థితి ఇక్కడ లేకపోలేదు. ఇక్కడ వైద్యానికి వెళితే పరీక్షల పేరుతో వేలాది రూపాయలు దండుకుంటూ చివరికి అన్ని పరీక్షలు చేయకనే చేసినట్లు చూపుతూ రోగులను నెత్తిన శఠగోపం పెడుతున్నారని పలువురు నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**ప్రాణాలు పోయినా నో "స్పందన"..**

ఆస్పత్రి యాజమాన్యం నిర్లక్ష్యపు ధోరణి వల్ల తరచూ ప్రాణాలను పోగొట్టుకునే పరిస్థితి కూడా ఇక్కడ లేకపోలేదు. నిర్లక్ష్యపు వైద్యం వల్ల వైద్యం వికటించి ప్రాణాలు కోల్పోతున్నారు. ఎవరైనా ఇదేమని ప్రశ్నిస్తే వారిపైనే మేనేజ్మెంట్ గూండాయిజం ప్రదర్శిస్తూ ఎదురు తిరుగుతుండడంతో భయభ్రాంతులకు గురైన కొందరు తమ బిడ్డల ప్రాణాలు పోయినా బయటికి చెప్పుకోలేని నిస్సహాయ స్థితిలో ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి కూడా ఇక్కడ లేకపోలేదు. ఇటీవల గోరంట్ల మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఒక కుటుంబం ఆరు నెలల పాపను వైద్యం కోసం ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆ చిన్నారికి ఏమి కాదంటూ భరోసా ఇచ్చారు... అయితే ఓ డాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఆ చిన్నారికి వైద్య వికటించి ఆస్పత్రిలోనే మృత్యువాతన పడ్డారు.. ఆస్పత్రి డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే తమ బిడ్డ చనిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆసుపత్రి ముందే ధర్నాకు దిగారు. దీంతో తమకున్న పలుకుబడిని ఉపయోగించి ఆ ధర్నా చేస్తున్న బాధితులని బెదిరింపులకు గురి చేయడంతో ఆ యాజమాన్యాన్ని ఏమి చేయలేక శవాన్ని తీసుకొని వెళ్లిన పరిస్థితి ఇటీవల ఆలస్యంగా వెలుగు చూసింది. వారి బెదిరింపులకు భయపడిన ఆ కుటుంబం తమకు జరిగిన అవమానాన్ని తమ బిడ్డను పోగొట్టుకున్న ఆవేదనను కూడా బయటకు చెప్పుకోలేక ఆ కుటుంబం పడుతున్న బాధ అంతా ఇంతా కాదు. ఈ పరిస్థితి




మరికొందరి బాధితుల్లో కూడా ఏర్పడింది. మేనేజ్మెంట్ దౌర్జన్యానికి భయపడి అడిగినంత ఇచ్చుకొని వారిచ్చే వైద్యాన్ని పుచ్చుకొని వెళ్లే పరిస్థితి కూడా ఇక్కడ లేకపోలేదు.

**వైద్యానికి వెళితే జేబులు ఖాళీనే..!!**

ఆసుపత్రిలో ఎన్ని ఇబ్బందులు పెట్టినా సరైన సౌకర్యాలు ఉన్నాయని వైద్యం కోసం ఆసుపత్రికి వెళితే జేబులు చిల్లులు కావాల్సిందే. పెద్దపెద్ద కార్పొరేట్ ఆసుపత్రిలో కూడా లేనంత రుసుము వసూలు చేస్తూ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారన్న విమర్శలు కూడా లేకపోలేదు. పేషెంట్ తన రోగాన్నిబట్టి అక్కడే ఉండాల్సి వస్తుంది. పేషంట్ అవసరాన్ని క్యాష్ చేసుకుంటూ బెడ్ రూపంలో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్న విమర్శలు పలువురు పేషంట్లే వ్యక్తం చేయడం విశేషం. ఒక బెడ్ మీద రూ.2500 నుంచి రూ.3000 దాకా వసూలు చేస్తుండడంతో ఒక రోగి ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యి డిశ్చార్జ్ అయ్యేసరికి వేలాది రూపాయలు బిల్లులు బిల్లులు వసూలు వసూలు చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఆసుపత్రి నిర్వాహకులు అక్కడ ప్రవర్తిస్తున్న కొందరు మేనేజ్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోతే ఆసుపత్రికి భవిష్యత్తులో చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## మోపిడి గ్రామంలో తాగునీటి ఇబ్బందులు పరిష్కరించాలి

### ఆర్థిక మంత్రి కేశవ్ కు సిపిఎం వినతి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మోపిడి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, తాగునీటి ఇబ్బందులు తీర్చే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు తెలిపారు. గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగులో పాల్గొన్న మంత్రి కేశవ్ కు సంబంధిత వినతి పత్రాన్ని సిపిఎం నాయకులు అందజేశారు. గత రెండు నెలల నుంచి సత్యసాయి నీళ్లు రాకపోవడంతో గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని చెప్పారు. బీసీ కాలనీలో పలుచోట్ల సిమెంట్ రోడ్లు, మురికి నీటి కాలువలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వర్షం కురిసిన ప్రతిసారి వరద నీరు ఇళ్లల్లోకి ప్రవేశిస్తుందని, దీంతో కాలనీవాసులు రాకపోకలు సాగించేందుకు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. విద్యుత్ వైర్లు ఇళ్ళ మీద ప్రమాదకరంగా వేలాడుతున్నాయని, గతంలో కరెంటు వైర్ తగిలి ఒకరు మృతి చెందిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా రూ.20వేల నగదు ఒకేసారి రైతుల ఖాతాకు జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మురళి, వీరాంజనేయులు, రామాంజనేయులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని ఆంజనేయ మాన్యం 35వ వార్డు లో కౌన్సిలర్ విజయ్ కుమార్ గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో పర్యటిస్తూ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని, ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి అలాగే తల్లికి వందనం, రేషన్ కార్డు దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్ డబ్బులు వచ్చాయా అని తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కౌన్సిలర్ విజయకుమార్, బూత్ ఇంచార్జ్ కత్తి రామాంజనేయులు, శివ, నరేంద్ర, బుజ్జి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సత్కారం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పలువురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడం బాధాకరమని, వారు పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించడంలో వారి కృషి ప్రశంసనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల అన్నారు. ఉన్నత పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులను హెచ్ఎం నిర్మల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు ఏ గోపాల్, సాకే భాస్కర్, ఏ గోపాలకృష్ణ, పివి శ్రీనివాసులు, పార్వతి, రుష%శీ%ద్ర స్వామి, శివప్రసాద్, రేణుకలను శాలువాలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి వారికి వీడ్కోలు పలికారు. అదేవిధంగా బదిలీపై కొత్తగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంది విత్తనం పంపిణీ చేసిన... ఆర్థిక మంత్రి కేశవ్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే కంది విత్తనాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థిక మంత్రి కేశవ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సు పరిపాలనలో తొలి అడుగు రెండో రోజు కార్యక్రమం మోపిడి గ్రామంలో నిర్వహించగా గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేశవ్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న కంది విత్తన పాకెట్లను లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి నిచ్చే చిరుధాన్యాల సాగుపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సుంకమ్మ, ఎగ్గిటి లక్ష్మీదేవి, వన్నూరమ్మ, మారెక్క, లక్ష్మమ్మ, ఓబులమ్మ, ఎగటి మారెప్ప, గంగన్న తదితరులు మంత్రి చేతుల మీదుగా ఉచిత కంది పాకెట్లను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు, ఏఈఓ వెంకటరమణ, గ్రామ వ్యవసాయ సహాయకురాలు పరిమళ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవినేని పురుషోత్తం, పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు, మాజీ ఎంపీపీ కేజే కుల్లాయప్ప, ఎంపీడీవో రవి ప్రసాద్, తిమ్మప్ప, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఓఎంసీలోకి చొరబడ్డ స్క్రాబ్ దొంగలు

## పట్టుకుని ఆరెస్ట్ చేసిన పోలీసులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గంలోని డి. హీరేహాళ్ మండలం ఓబుళాపురం వద్ద నున్న ఓఎంసీ గనుల్లో స్క్రాబ్ దొంగలు చొరబడి సీజ్ చేసిన వాహనాలను కట్ చేసి అమ్ముకుంటున్న 7 మంది దొంగలను పట్టుకుని, అరెస్ట్ చేసినట్లు రూరల్ సీఐ వెంకటరమణ తెలిపారు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో డి.హీరేహాళ్ ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి తో కలిసి గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. రాబడిన సమాచారం మేరకు ఓబుళాపురం గ్రామ శివారులో ఉన్న ఓఎంసీ గనుల్లో సీజ్ చేయబడిన వాహనాలను కట్ చేస్తున్న విషయం తెలుసుకుని తన సిబ్బందితో కలిసి ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి ఐరన్ దొంగలను పట్టుకున్నట్లు తెలిపారు. వీరంతా బళ్లారి జిల్లా, సండూరు తాలూకా, తోరణగల్లు వద్ద నున్న కురేకుప్ప గ్రామానికి చెందిన వారని తెలిపారు. ఒకే గ్రామానికి చెందిన మారుతి, వీరేష్. గాదిలింగప్ప, గణేష్, హరిజన బనవరాజు, ఉమాపతి, దొడ్డ బసప్పలు ఎల్పీజీ గ్యాస్ కట్టర్‌తో ఓఎంసీలో నిలబడి పోయిన జేసీబీ, హిటాచి మరియు మొబైల్ క్రషర్ లను కట్ చేసి అమ్ముకుని



సొమ్ముచేసుకునే దొంగలుగా గుర్తించినట్లు తెలిపారు. 7 మందిని పట్టుకోగా తోరణగల్లు సమీపంలోనే ఉన్న ధర్మసాగరం గ్రామానికి చెందిన వీరేష్, ఉచ్చప్ప, ప్రకాష్ లు తప్పించుకున్నట్లు ఆయన వెల్లడించారు. వీరంతా కలిసి గత నెల 27వ తేదీన ఒకసారి, 29వ తేదీన మరోసారి స్క్రాబ్ ను కట్ చేసి దొంగలించినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. వీరినుండి ఆక్సిజన్ సిలెండర్లు, గ్యాస్ కట్టర్లు మరియు స్క్రాబ్ ను తరలించడానికి ఉపయోగించిన టాటా లగేజీ ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన స్క్రాబ్ దొంగలపై కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరు పరచనున్నట్లు సీఐ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రామాంజినేయులు, మల్లికార్జున, కృష్ణారెడ్డి, రంగారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

# అనుమతులు నిల్.. దోచుడు ఫుల్ !!

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని వారు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతూ కూలి పనులు చేస్తున్నా తమ పిల్లలను చదివించడం కోసం ఎంతో మంది ముందుకు వస్తున్నారు. దానికి తోడు ప్రభుత్వం కూడా తల్లికి వందనం పథకం కింద చేయూతనిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తుంది. పట్టణాలకు దూరంగా ఉండే గ్రామాలలో తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివించడం కోసం ప్రైవేట్ వసతి గృహాలలో వదులుతున్నారు. ఇదే అదునుగా భావించిన కొందరు ప్రైవేట్ యాజమాన్యం ఇష్టానుసారం దోచుకుంటూ జేబులో నింపుకుంటున్నారు. ఇది ప్రస్తుతం గుంతకల్లులో జరుగుతున్న తంతు..

### ఒక్కో విద్యార్థి నుంచి రూ.80వేలు డిమాండ్

ణంలో దాదాపు 79 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో అరుణ జ్యోతి, సక్సెస్, పల్లవి, ఎస్ వి ఐ ఎస్ పాఠశాలలో ప్రస్తుతం వసతి గృహాలు (హాస్టల్స్) నిర్వహిస్తున్నారు. వీరు పాఠశాలలు తెరవకముందే వారి దగ్గర పని చేస్తున్న సిబ్బందిని చుట్టుపక్కలలోని వివిధ గ్రామాలలో తిరిగి ప్రైవేటు పాఠశాల మరియు వసతి గృహాల గురించి తెలిపేటట్లు చేస్తారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వసతి గృహాలు ఉన్నాయని తక్కువ ఫీజులతో విద్యార్థులకు చదువు చెప్పిస్తామని మాయ మాటలు చెప్పి పాఠశాలకు వచ్చే విధంగా చేస్తారు. గత కొన్ని రోజుల కిందట కొన్ని గ్రామాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఒక ప్రైవేట్ వసతిగృహం, పాఠశాలలో చేర్పించడానికి వచ్చారు. వారికి ఆ పాఠశాల యజమాన్యం ఒక్క విద్యార్థికి దాదాపు రూ.80 వేలు ఖర్చు అవుతుం దని తేల్చి చెప్పారు. వారు మా ఆర్థిక పరిస్థితులు బాగా లేవు తగ్గించండి సార్ అని వేడుకుంటే రూ.60 వేలకు తగ్గించినట్లు సమాచారం. పట్టణంలోనే ఈ వసతి గృహాలు నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యం సాంఘిక సంక్షేమ శాఖ నుంచి ఎటువంటి అనుమతులు తెచ్చుకోలేదు. అంతేకాకుండా వసతిగృహాలకు కావలసిన విశాలమైన గదులు, స్వచ్ఛమైన నీరు, నాణ్యమైన ఆహారం, మెడికల్ వసతి, ఆ వసతి గృహాన్ని చూసుకోవడానికి వార్డెన్ నియమించాలి. వసతి గృహాలు నిర్వహించాలంటే ఇలాంటివి అనేక నిబంధనలు పాటించాల్సి ఉంది.

కానీ వీరు ఇలాంటివేవీ పాటించకుండా కేవలం వసతిగృహాలు ఉన్నాయంటే ఉన్నాయనే విధంగా ఆ ప్రైవేట్ పాఠశాలల భవనాలపైనే ఇరుకు గదులలో వసతిగృహాలు నిర్వహిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించకుండా వసతి గృహాలు నిర్వహిస్తున్నారు. వ్యాపార దృక్పథంతో కాకుండా దూర ప్రాంతాల నుంచి చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులకు సౌకర్యాలు కల్పించి, నాణ్యమైన విద్యను అందించాల్సిన వసతి గృహాల యాజమాన్యం దోచుకోవడానికి అలవాటు పడ్డారు. ఈ తంతు అనేక సంవత్సరాలుగా జరుగుతున్న ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసిన ఎవరు పట్టించుకోకుండా ప్రేక్షక పాత్ర వహిస్తూ చూస్తూ ఉన్నారు.

### అనుమతులు లేకుంటే నోటీసులు జారీ చేస్తాం - మస్తాన్ రావు..

. మండల విద్యాశాఖ అధికారి గుంతకల్లు : వసతి గృహాలు నిర్వహించేవారు సాంఘిక సంక్షేమ శాఖ నుంచి అనుమతులు తప్పకుండా తీసుకోవాలి. అలా లేని పక్షంలో సంబంధిత యాజమాన్యంకు నోటీసులు జారీ చేస్తాం. వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, స్వచ్ఛమైన త్రాగునీరు, విశాలమైన గదులు ఉండేలా ఏర్పాటు చేయాలి. అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం.

# రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన

**రప్పా, రప్పా నరుకుతామంటే తప్పేంటని హింసను ప్రోత్సహిస్తావా జగన్ ?**

**మోపిడిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విశేష స్పందన**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గత ఐదేళ్లలో విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు అడుగులు వేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతుందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రెండో రోజు గురువారం మండలంలోని మోపిడి గ్రామంలో పాల్గొన్న ఆర్థిక మంత్రి కేశవ్ ఇంటింటికి వెళ్లి అందరిని ఆప్యాయంగా పలకరించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాటు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించారు. గ్రామంలో మహిళలను సమావేశపరిచి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఏడాది పాలనలో రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో శాంతి, అభివృద్ధి, సుస్థిరతకు భరోసానిచ్చే పాలను సాగిస్తుంటే, మాజీ ముఖ్యమంత్రి రాష్ట్రంలో అశాంతి, అస్థిరత, అరాచకాన్ని సృష్టించాలన్న లక్ష్యంతో అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రెట్టింపు సంక్షేమాన్ని అమలు చేస్తున్నామని, అభివృద్ధి, ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆర్థిక మంత్రి కేశవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్, సీఐ మహానంది, పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు దేవినేని పురుషోత్తం, రేగాటి నాగరాజు, మండల కార్యదర్శి జంగడి గోవిందు, ఎర్రగుంట్ల వెంకటేశులు, ఎన్. నరేష్, చలపతి, స్థానిక పార్టీ నాయకులు నర్రా కేశన్న, నెట్టెం రవి, మేకల గురు, జంగడి వెంకటేశులు, బోయ ఎర్రి స్వామి, హరిజన గోవిందు, మాజీ ఎంపీటీసీ వెంకటేశులు, ధర్మేంద్ర, దగ్గుపాటి హరి, బోయ రామాంజనేయులు, పలు శాఖల అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఆడపిల్లల పట్ల వివక్ష చూపకుండా, ఆడ మగ ఇద్దరూ సమానం అనే భావన కలిగి ఉండాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ఎండి షఫీ అవగాహన కల్పించారు. గురువారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మోపిడి గ్రామంలో మహిళలకు బాల్యవివాహాల నిర్మూలన, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ కొంతమంది తల్లిదండ్రులు అబ్బాయిల మీద మోజుతో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి కడుపులో ఉన్నది ఆడ శిశువు అని తెలిసి అబార్షన్లకు



పాల్పడుతున్నారని, ఇలాంటివి చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. తల్లిదండ్రులు బలవంతపు బాల్య వివాహానికి పాల్పడితే 1098 నెంబర్ కి ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ హెబ్సిబా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీటి పైపులైను పనులకు భూమి పూజ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని ఇంద్రావతి గ్రామ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు పెన్నహొబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు మాజీ సర్పంచ్, తెదేపా నాయకులు ఎర్రగుంట్ల వెంకటేశులు తెలిపారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కృషితో జల్ జీవన్ మిషన్ కింద మంజూరైన రూ.16లక్షల నిధుల వ్యయంతో పైపులైను నిర్మాణ పనులకు గురువారం మాజీ సర్పంచ్ ఓబులేసు, తెదేపా నాయకులు సుధాకర్ తో కలిసి ఎర్రగుంట్ల వెంకటేశులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామస్తులకు ప్రస్తుతం బోరు నీరు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జల జీవన్ మిషన్ కింద మంజూరైన రూ.16లక్షల నిధులతో మోపిడి నుంచి ఇంద్రావతి గ్రామం వరకు చేపట్టిన పైపులైను పనులు త్వరలో పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. పైప్ లైన్ పనులు ముగిసిన వెంటనే గ్రామానికి అదనంగా పీఏబీఆర్ నుంచి తాగునీరు అందుబాటులో ఉంటుందన్నారు. జల జీవన్ మిషన్ కింద పైపులైను పనులకు నిధుల మంజూరుకు కృషి చేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులకు గ్రామ స్తుల తరఫున తెదేపా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రామకృష్ణ, వడ్డే గోవిందు, కల్లు చిన్న, కురుబ మల్లికార్జున, చాకలి రామాంజనేయులు, దాసరి రవి గ్రామస్తులు పాల్గొన్నారు.

# మొహరం పండుగ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని మొహరం పండుగ సందర్భంగా వన్నూరు స్వామి (పీర్ల స్వామి) సేవా కార్యకర్తలు గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట వన్నూరస్వామి కట్టు దగ్గర ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వచ్చిన భక్తులకు గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి ప్రసాదంను అధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వన్నూరు స్వామి (పీర్లస్వామి) భక్తులు, సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటకు పిచికారి చేసే మందును త్రాగి 16గొర్రెలు మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోనంపల్లి గ్రామంలో మొక్కజొన్న పిచికారి చేసే ముందును తెలియకుండా గొర్రెలు త్రాగి 10 గొర్రెలు, ఐదు మేకలు, ఒక పొట్టేలు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది, కోనంపల్లి గొర్రెల కాపర్లు తెలిపిన వివరాలు మేరకు కాలువపల్లి కోనంపల్లి గ్రామ మధ్యలో ఒక రైతుకు చెందిన తోటలో మొక్కజొన్నకు పిచికారి చేసే ముందును(యూరియా) డ్రిప్పు ట్యాంకులో కలిపి ఉంచడం జరిగిందని, అది తెలియక గొర్రెలు ఆ ద్రావణాన్ని తాగి మొత్తం 16 గొర్రెలు మృతి చెందాయి అన్నారు.(తిప్పయ్యకు చెందిన ఐదు గొర్రెలు, మహేష్ చెందిన ఒక గొర్రె ం ఒక మేక, వన్నూరు స్వామికి చెందిన రెండు గొర్రెలుం ఒక మేక, రామాంజనేయులు చెందిన రెండు గొర్రెలు, అంజనప్ప చెందిన ఒక మేక లింగన్న ఒక గొర్రె ఒక పొట్టేలు కురువమల్లప్పది ఒక మేక ద్రావణం తాగి మృతి చెందాయి) ఇంకా అనారోగ్యంతో ఉన్న గొర్రెలకు వెటర్నరీ సిబ్బంది ఎర్రి స్వామి ఇంజక్షన్లు వేయడం జరిగిందని తెలిపారు. మృతి చెందిన గొర్రెలు విలువ దాదాపురూ 2.5 లక్షల ఉంటాయని, ప్రభుత్వం ఆదుకొని మృతి చెందిన గొర్రెలకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని గొర్రె కాపర్లు అధికారులను విన్నవించుకున్నారు.




# చంద్రన్నతోనే సుపరిపాలన సాకారం

## గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**పామిడి, మేజర్ న్యూస్:** సీఎం చంద్రబాబునాయుడుతోనే సుపరిపాలన సాకారమైదని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. మండలంలోని అనుంపల్లి గ్రామంలో గురువారం టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ కలిసి సుంకులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామం లో ఎన్డీయే ఏడాది పాలనలో సాధించిన విజయాలను తెలియజేస్తూ ఇంటింటికీ వెళ్లి పలుకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కలియ తిరిగారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయినప్పటికీ సం క్షేమం, అభివృద్ధిలో వెనకడుగు వేయలేదన్నారు. అధికారం చేపట్టిన వెంటనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పెంచి గడిచిన రెండు నెలలకు కూడా ఒకే సారి అం దజేసిన ఘనత ఎన్డీయే ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. అలాగే మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారన్నారు. అంతేకాకుండా ఇంట్లో ఎంతమం ది పిల్లలు చదువుకుంటుంటే అంతమందికీ తల్లికి వందనం చెల్లించారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ వస్తున్నామని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించి ప్రజల ఇబ్బందులను పరిష్కరిను న్నామన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధిని, లబ్ది పొందిన సంక్షేమ ఫలాలను మహిళలు ఎంతో సంతోషంగా ఎమ్మెల్యే జయరాంకే వివరించడం ఆసకిబికరంగా మారింది. మరిన్ని సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనారోగ్యంకు గురై మంచాన పడిన టీడీపీ సీనియర్ కార్యకర్త నారాయణకు పరామర్శించారు. ఎస్సీ కాలనీలో సుంకన్న, అంజినమ్మ దంపతులకు పక్కా ఇళ్లు లేదని తెలియజేయడంతో త్వరలోనే ఎన్టీఆర్ గృహం మంజూరు చేయిస్తామని, ఆలోపు స్థానిక టీడీపీ నాయకులు సత్యనారాయణరెడ్డి రేకుల షెడ్డును వేయిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ చౌ దరి, సంజీవకుమార్, మహేష్, రమేష్ నాయక్, సురేష్ రెడ్డి, రామాంజనేయులు నాయక్, శ్రీనివాసులు, భాస్కర్, బొమ్మా మోహన్ కృష్ణ, హమాలీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బిట్ కాయిన్ బిజినెస్‌లో 20 ఇయర్స్ ఇండస్ట్రీ!



నెల నెలా ఒక్కొక్కటి.. కొంప కొల్లేరు చేసే కొత్తరకం వ్యాపారం. స్వదేశం కాదు పక్క విదేశం. నాడు బిట్ కాయిన్, నిన్న లుక్, రేపు ఎంఎంఎం.. ఇలా సరికొత్తవి సైబర్ నేరగాళ్లు భారతదేశంలోని పలు రాష్ట్రాలకు పలు జిల్లాలకు ఈ కాయిన్స్ బిజినెస్ కొందరు ప్రముఖుల ద్వారా ప్రజలకు పరిచయం చేస్తున్నారు. అది ఎలా అంటే ఈ కాయన్స్ కొంటే ఇంత లాభం, ఈ కాయన్స్ కొంటూ మరొకరిని ఈ వ్యాపారంలోకి చేర్పిస్తే మరింత లాభం, మీరు లక్షాధికారులు కాదు కోటీశ్వరులు అవుతారంటూ లేనిపోని ఆశలు చూపిస్తూ పావులుగా జిల్లాలోని ప్రభుత్వ అధికారులకు సంబంధించిన రక్త బంధువులను వాడుతూ.. ఈ వ్యాపారాన్ని వారు కావాల్సినంత కాలం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తూ బిజినెస్ స్థాపకులకు ఆశించిన లాభం వచ్చిన వెంటనే ఎలాంటి ప్రకటన లేకుండానే వ్యాపారాన్ని మూసేస్తూ పలు రకాల బిట్ కాయిన్స్‌లో పెట్టుబడులు పెట్టిన ప్రజలకు కుచ్చు టోపీ పెడుతున్నారు.

**అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్**

## సైబర్ క్రైమ్ పోలీసుల కళ్ల ముందే అసలు దొంగ ఆగడాలు

- లబోదిబో మంటున్న లక్షలాది మంది బాధితులు
- తహసిల్దార్ భార్యను అడ్డంపెట్టి భర్త ఆగడాలు
- ప్రతి ఏడాది కొత్త రకం బిట్ కాయిన్ బిజినెస్‌తో విలాస జీవితం
- ఏమి పట్టనట్లుగా ముఖ్య పాలక" ఉన్నతాధికారులు


యూ'బి'ట్ 'బి'ట్‌లోను..
ప్రభుత్వ లింకులు!
ఇల్లీగల్ వ్యవహారాల్లోకి తలదూరుస్తున్న ఉద్యోగులు


సూర్య
09 Jun 2025 - Page 5
తహశీల్దార్‌కు బిట్ కాయిన్స్ ఉచ్చు!?

### ఉదాహరణకు 20 ఇయర్స్ ఇండస్ట్రీ

నార్పల మండల తహసిల్దార్ అరుణ కుమారి భర్త విష్ణువర్ధన్ రెడ్డి, ఆమెకు ఉద్యోగం రాక ముందు నుండే అనగా 20 ఏళ్ల నుండి ఈ బిట్ కాయిన్స్ బిజినెస్ చేస్తూ ఎందరినో అందులోకి చేర్చి కొంపముంచాడని "మేజర్ న్యూస్ " ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తహసీల్దారును టచ్ చేసిన చాలు ఆమె నోటి నుండే మా ఆయన 20 ఇయర్స్ ఇండస్ట్రీ అని ఆ పదం వస్తుంది. మా ఆయన ఈరోజు కొత్తగా ఈ బిజినెస్ మొదలు పెట్టింది కాదని ఓ 20 ఏళ్ల నుండి అందులో నిమగ్నమయ్యారని కావాలంటే ఎవరైనా పరిశీలించు కోవచ్చని ఆ అధికారిణి మాట్లాడిన మాటలు ఎవరికైనా ఆశ్చర్యాన్ని కలిగించక మానదు. మొదట సైబర్ క్రైమ్ పోలీసులు ఇలాంటి బిట్ కాయిన్ బిజినెస్ ద్వారా ఎవరు మోసపోకుండా చూడాలంటే ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన రక్త బంధువులను అందులోనూ ఈ వ్యాపారంలో నిమగ్నమైన వారిని మొదటి నుంచి కట్టడి చేసేలా చర్యలు తీసుకుంటే దేశంలోకి ఈ విదేశీ సంస్కృతి పాకకుండా దేశం కూడా ప్రగతి మార్గంలో ప్రయాణించే అవకాశం ఉంది. జిల్లా ఉన్నతాధికారులు కూడా మొదట ఇలాంటి బిట్ కాయిన్ బిజినెస్ ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు దిశగా అడుగులు వేయాలని పలువురు బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సైబర్ క్రైమ్ పోలీసుల కళ్ళముందే బిట్కాయిన్ బీజపు దొంగలు అవును మీరు వింటుంది నిజమే సమాజంలో ప్రముఖులుగా చెప్పుకుంటున్న కొందరిలో వారు అసలైన బిట్ కాయిన్స్ బీజపు దొంగలు.**

# వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తెచ్చుకోండి

### - డబ్బు కాదు ముఖ్యం ప్రాణం

### - మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** వాహనదారులు ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తెచ్చుకోవాలని మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో పర్యటిస్తున్న సమయంలో వాహనదారులను డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పై ఆరా తీస్తే ఏ ఒక్కరి నుంచి స్పందన రాలేదు అన్నారు. ఈ సమస్యను గమనిస్తే కనీసం పట్టణంలో 30 శాతం కూడా లైసెన్స్ ఉన్న పరిస్థితి కానరావడం లేదన్నారు.డ్రైవింగ్ లేని సమస్య ముఖ్యంగా ఉద్యోగస్తులు వద్ద కనిపిస్తూ ఉందన్నారు. ముందుగా ఉద్యోగస్తుల్లో మార్పు రావడంకోసం మున్సిపల్ ఉద్యోగస్తుల కు ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ ఉండాలని నిర్ణయించడం జరిగిందన్నారు. లేనిపక్షంలో జీతం నిలిపివేస్తామని హెచ్చరించడం తో వారిలో మార్పుతో ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు.సచివాలయ ఉద్యోగస్తులకు కూడా ఆర్టిఓ అధికారులతో మాట్లాడి ప్రతి ఒక్కరికి లైసెన్స్,ఇన్సూరెన్స్ వచ్చేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు.వాహనాన్ని నడిపే ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. డబ్బు కాదు ముఖ్యం ప్రాణం ముఖ్యమని కుటుంబాలు రోడ్డున పడకుండా జాగ్రత్త పడాలని ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు.

# హరహర వీరమల్లు సెల్లాయిడ్ సెన్సేషన్..





### అభిమానుల్లో రెట్టింపు ఉత్సాహం నింపిన థియేటికల్ ట్రైలర్

### జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్, అఖిలభారత చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** హర హర వీరమల్లు సినిమా సెల్లాయిడ్ సెన్సేషన్ గా నిలుస్తుందనేందుకు థియేటికల్ ట్రైలర్ ప్రభల నిదర్శనమని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి సి వరుణ్ అన్నారు. గురువారం అనంతపురం వి మెగా స్క్రీన్ లో హరహర వీరమల్లు థియేటికల్ ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, అఖిలభారత చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అభిమానుల కోలాహలంతో వి మెగా స్క్రీన్ ప్రాంగణం కిక్కిరిసింది. అభిమానుల లీలలు కేకలు జేజేల నడుమ విడుదలైన ట్రైలర్ ఉగ్రూతలూగించింది. బాక్స్ ఆఫీస్ పులులను వేటాడే బెబ్బులి పవన్ కళ్యాణ్ అని వరుణ్ అన్నారు. అనంతరం అభిమానుల నడుమ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు తీసి వరుణ్ తో సెల్ఫీలు తీసుకునేందుకు అమితాసక్తి చూపారు. అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ వరుణ్ పవన్ కళ్యాణ్ అభిమానులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో జిల్లా నియోజకవర్గం ఇంచార్జ్ లు మంజునాథ్, సాకే పవన్ కుమార్, వాసిగిరి మణికంఠ, శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీపతి, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జిల్లా కార్యదర్శి సంజీవ రాయుడు, అవుకు విజయకుమార్, నగర ప్రధాన కార్యదర్శి హుస్సేన్, నగర కార్యదర్శి సంపత్, పార్టీ నేతలు, మెగా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మొహర్రం వేడుకలను శాంతియుతంగా జరుపుకోండి..



**కూడేరు మేజర్ న్యూస్:** మొహర్రం వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ రాజు సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మొహర్రంను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాల న్నారు. వ్యక్తిగత మరియు రాజకీయ కక్షలను దృష్టిలో ఉంచుకొని గొడవలకు దిగడం వంటివి జరిగకూడదన్నారు. శాంతియుతంగా, సామరస్యంగా ప్రజలం తా కలిసిమెలిసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగ ను జరుపుకోవాలని ప్రజల మధ్య ఐక్యత, సామరస్యం వెల్లివిరియాలని ఆకాం క్షిస్తున్నామన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటుచేసుకోకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేన నని తెలిపారు.

## మండలంలో పర్యటించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆకు లేడు,లోలూరు, శింగనమల గ్రామాల నుంచి వచ్చిన పిజిఆర్ యస్ అర్జీలను విచారించిన ట్లు తెలిపారు. రీ సర్వే జరుగుతున్న మట్లగొంది గ్రామంలో క్షేత్ర పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషారెడ్డి, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ నారాయణ స్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బషీరున్ , వీఆర్వో తాతయ్య,గ్రామ సర్వేయర్లు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నేడు నగరంలోని కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బి. రామాంజనేయులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన విద్యార్థులు, గిరిజన సంఘాల నాయకులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లా కేంద్రంలో విజిబుల్ పోలీసింగ్.. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు

### – వాహనాల తనిఖీలలో పాల్గొన్న నగర సిఐలు, ఎస్సైలు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. వాహనాల తనిఖీలలో నగర సి.ఐ లు, ఎస్సైలు పాల్గొన్నారు. గంజాయి, అక్రమ మద్యం, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా లోతుగా తనిఖీ చేశారు. అంతేకాకుండా... రోడ్డు భద్రతపై దృష్టి సారించారు. ఆటోలలో అధిక లోడ్తో ప్రయాణీకులు తరలించకుండా మద్యం సేవించి వాహనాలు నడపకుండా, త్రిబుల్ రైడింగ్ వెళ్లకుండా తనిఖీ చేశారు. అనంతపురం ఒన్ టౌన్, టూటౌన్ , త్రీటౌన్, ఫోర్త్ టౌన్ రూరల్ మరియు ట్రాఫిక్ పోలీసులు ముఖ్య కూడళ్లు, ప్రధాన రహదారులపై వాహనాల తనిఖీ నిర్వహించి ట్రాఫిక్ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. నగరంలో వాహనాల రాకపోకలు సులువుగా సాగేలా చర్యలు చేపట్టారు.

## విద్యార్థులకు ఉపకరణాలను అందజేసిన ఉపాధ్యాయురాలు



చిలమత్తూరు, మేజర్ న్యూస్: ఉపాధ్యాయులు తమ సొంత నిధులను వెచ్చించి తమ పాఠశాల విద్యార్థులకు బాగా చదువుకోవాలి అన్న సంకల్పంతో వారికి ఉపకరణాలను అందజేస్తున్నారు. గురువారం మండలంలోని కల్లుకుంట ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయురా లు వెన్నెల సొంత నిధులు వెచ్చించి పాఠశాలల్లోని ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్ , పెన్సిల్లు, పలకలు ఇతర ఉప కరణాలను ప్రధానోపాధ్యాయుడు మాబుసాబ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. పిల్లలకు ప్రభుత్వం ఇస్తున్న వాటితోపాటు తాము కూడా విద్యార్థులకు ఎంతో కొంత సాయంగా వీటిని అందించడం జరిగిందని ఉపాధ్యా యురాలు తెలియజేశారు. విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేసిన ఉపాధ్యాయురాలు వెన్నెలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## ఎమ్మెల్యే పిఏకు వినతి

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస్ కు సిపిఎం నాయకులు ప్రవీణ్, గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. చిలమత్తూరు మండలం లో 2007 నుండి వివిధ పేర్లతో రైతుల భూములు సేకరించిన ఇప్పటివరకు ఒక్క పరిశ్రమ కూడా స్థాపించలేదన్నారు. అలాగే టేకులోడు ప్రాంతంలో 2016 నుండి భూములు సేకరిస్తున్న ఒక పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదని ఎమ్మెల్యే పిఏ తీసుకొచ్చారు. రైతుల అనుమతి లేకుండా భూములు తీసుకోవడం సరికాదని, ఇప్పటికే తీసుకొన్న భూములలోన్ పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రతి రైతు కుటుంబానికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చూడాలని ఎమ్మెల్యే పి ఏ కు కోరినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



## కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం : ఎమ్మెల్యే కందికుంట

### – సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విశేష స్పందన

### – ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన మినిస్ట్రీ ఆఫ్ హెూమ్ అఫైర్నెస్ బోర్డు మెంబర్ ముక్తియార్ బాష

**తనకల్లు, మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం సాధ్యమని కదిరి శాసన సభ్యులకు కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేపట్టారు. స్థానిక నాయకులు అధి కారులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు తీరును ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. మొదటగా మినిస్ట్రీ ఆఫ్ హెూమ్ అఫార్నెన్స్ బోర్డ్ మెంబర్ ముక్తీయార్ భాష గ్రామంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం అరాచకాలు చూడలేక కూటమి ప్రభుత్వ మైన మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకొని ఏడాది కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రం లోని పేదరికాన్ని ప్రతి కుటుంబం నుండి దూరం చేసే దశగా అడుగులు వేస్తున్నారన్నారు. అందుకు నిదర్శనమే అవ్వ, తాతలకు 4 వేలు పింఛను, బడికి వెళ్లే పిల్లలకు ఎంత మంది ఉంటే అంతమందికి ఏడాదికి ఒకరికి 13 వేల రూపాయల చొప్పున తల్లికి వందనము, అదేవిధంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందుకునే ప్రతి గృహి ణిలోనూ ప్రభుత్వం పట్ల కృతజ్ఞత భావం వెల్లు విరిస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతు ఖాతాలలో ఏడాదికి 20 వేలు ఆర్థిక సహాయం త్వరలో అందుతుందన్నారు. ఆర్థిక ఇబ్బందుల మధ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఏడా ది కాలంలో ప్రజలు ఊహించిన దాని కంటే ఎక్కువ సంక్షేమ అభివృద్ధిని అందిస్తున్న సందర్భంలో



ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి జిల్లా అధ్యక్షుడు అంజన్న, మహిళా అధ్యక్షురాలు పర్వీన్ భాను, మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, రాజారెడ్డి, సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, బాగేపల్లి చలపతి, ఆనంద్ రెడ్డి, హరి నాయక్ బ్రహ్మానంద రెడ్డి, మాజీ సర్పంచ్ శివరాం, మాజీ జెడ్పిటిసి రవీం దర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందు, తెలుగు యుత మండల అధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్, ఆసుపత్రి అభివృద్ధి డైరెక్టర్ నాగభూషణం, పీజీ మల్లికార్జున అరటికాయల రవి, నాగేంద్ర ప్రసాద్, తహసిల్దార్ షాబుద్దీన్, ఎంపీడీవో రామా నాయక్, డాక్టర్ ధర్మ రాజు, విద్యుత్ ఏ ఈ శ్రీకాంత్, ఏవో భారతి, ఏపీవో మరియమ్మ, ఏ పి ఎం జయంతి, ఐ సి డి సూపర్వైజర్ లక్ష్మీదేవి, హెల్త్ సూపర్వైజర్ సూర్య నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## “సహకార వ్యవస్థ”పై అవగాహన సదస్సు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని యస్వీ డిగ్రీ,పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో రాయలసీమ సహకార శిక్షణ కేంద్రం, 103వ ఐవైసీ 2025లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఎస్.వి.డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సహకార వ్యవస్థపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సహకార శిక్షణ కేంద్రం, అనంతపురము, సీనియర్ ఇన్స్ట్రక్టర్/ సి.ఇ.ఒ. ఎం.బి.మురళీమోహన్ పాల్గొన్నారు. శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని సహకార సంఘాలు వివిధ అంశాలపై జులై 01వ తేది నుండి జులై 06వ తేది వరకు అంతర్జాతీయ సహకార వారోత్సవాలు నిర్వహించుకోవాలని ఆదేశాలు జారీ చేశారన్నారు.



విద్యార్థులలో సహకార స్ఫూర్తిని పెంపొందించడానికి కార్యక్రమము నిర్వహించడం జరిగిందని తెలియజేస్తూ సహకారం అనేది ఒక స్వయం నియంత్రిత సంఘం అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాయలసీమ సహకార శిక్షణా కేంద్రం అనంతపురము, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి. ప్రసాద్,ఎ౦.శ్రీనాథ్, పాల్గొన్నారు.

## పట్టణ శివారులో దారుణ హత్య

### – తల, మొండెం వేరు చేసిన ఆగంతకులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ పట్టణ శివారు బైపాస్ రహదారి సమీప పొలాల లో కదిరి నివాసి విశ్వ నాథ్ (48) తల,మొండెం వేరు చేసిన స్థితి లో దారుణ హత్యకు గురి అయ్యారు . గురువారం పట్టణ శివారు బైపాస్ రహదారి సమీపాన గల పొలంలో తల, మొండెం వేరు అయి ఉన్న స్థితిలో మృతి చెంది ఉన్న విశ్వనాథ్ శవాన్ని గుర్తించిన వ్యక్తులు పోలీసులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. పోలీసులు బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నా యి. నల్లచెరువు మండలం ఎర్రగుంటపల్లికి చెందిన విశ్వనాథ్ వివాహ అనంతరం అత్తగారి ఊరైన ఓడీసీ మండలం గాజుకుంటపల్లికి సుమారు 20 సంవత్సరాల క్రితం వలస వెళ్లాడు. కొద్ది కాలం క్రితం కదిరికి మకాం మార్చడం జరిగిందన్నారు. మంగళవారం ఇంటి నుండి బయలుదేరిన విశ్వనాథ్ ను గుర్తు తెలియని వ్యక్తులు ముదిగుబ్బ పట్టణ శివారు పొలంలో అతి



దారుణంగా హత్య చేసి, శరీరం నుంచి తలను వేరు చేసి దూరంగా విసిరివేయడం జరిగిందన్నారు. ఈ పరిస్థితుల్లో ఉన్న సమాచారాన్ని పోలీసులకు అందడంతో సీఐ శివ రాముడు తన సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. సమాచారాన్ని మృతుడి భార్య కు తెలియజేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. హత్యకు గల కారణాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## సకాలంలో బాడుగలు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించండి

### – మున్సిపల్ చైర్మన్ జెసి

తాడిపత్రి మేజర్ న్యూస్: సకాలంలో బాడుగలు చెల్లించి తాడిపత్రి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించండి అని మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నందు మున్సిపల్ షాపుల లీజుదారులతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపు లీజు దారులు సకాలంలో బాడుగలు చెల్లిస్తే ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వగలమని, లేని పక్షంలో మునిసిపాలిటీ ఇబ్బందులు ఎదురుకోవాల్సి వస్తుందని తెలిపారు. కావున దయచేసి



ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మీకేమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, మున్సిపల్ అధికారులు, షాపుల లీజు దారులు పాల్గొన్నారు.

# ధర్మవరం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**-రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్**
**-గూగుల్ మీట్ ద్వారా %గ్రా%4 ఫౌండేషన్ పై సమీక్ష**





**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ అన్నారు. గురువారం విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించిన విజన్ యాక్షన్ ప్లాన్ పై ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గూగుల్ మీట్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రతి రంగంలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటికి తగిన శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించాలని మంత్రి అన్నారు. ధర్మవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలన్నారు. ఆరోగ్యం, విద్య, మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక అభివృద్ధి వంటి రంగాల్లో ప్రస్తుత పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు. ధికారులత పాటు సీవీపీ పీ సభ్యులు కలిసి ఏర్పాటుచేసిన ప్రతిపాదనలు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, ఎంపీడీఓ సాయి మనోహర్, విద్యావేత్త సురేంద్ర నాయుడు, సీవీఏపీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అప్పులబాధతో పట్టుచీరల వ్యాపారి ఆత్మహత్య



**ధర్మవరం మేజర్ న్యూస్:**అప్పుల బాధ, ఒంటరితనంతో మనస్థాపానికి గురై ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మ'హత్యకు పాల్పడినట్టు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు... పట్టణంలోని శాంతినగర్కు చెందిన వెంకటనరసింహులు కుమారుడు జగదీశ్ (34) పట్టుచీరల వ్యాపారం చేసుకుంటుండేవాడు. ఈయనకు మూడేళ్లక్రితం ఇదే పట్టణానికి చెందిన అంజలితో వివాహమైంది. అయితే జగదీశ్ క్రికెట్ బెట్టింగ్ల కోసం అప్పులు చేశాడు. ఈ క్రమ ంలో అప్పులు ఎక్కువ చేయడంతో బార్య అంజలి గొడవపడి 4నెలల క్రితం పుట్టింటికి వెళ్లింది. ఈ నేపథ్యంలో అప్పుల బాధతోపాటు ఒంటరితనం భరించలేక తీవ్ర మనస్థాపానికి గురై గురువారం బాత్రూంలో ఒంటిపై పెట్రోలోపోసుకుని నిప్పంటిం చుకుని ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబసభ్యులు జగదీశను వెం టనే ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్సలు అనంతరం పరిస్థితి విషమించడంతో అనంతపురం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్టు సీఐ తెలిపారు. మృతుని తండ్రి వెంకటనరసింహులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుని సంతానం లేదు.

## బాల సదనం విద్యార్థులకు వైద్య పరీక్షలు

**- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బాలసదనంలో గల విద్యార్థులకు వైద్య పరీక్షలను జిల్లా త్వరిత చికిత్స కేంద్రం డాక్టర్ ప్రేమ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని సాయి నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలోగల బాలసదనములో జిల్లా చికిత్స కేంద్రం ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరమును నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులకు గల వ్యాధులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలను సలహాలను అందించడం జరిగిందన్నారు. 22 మంది విద్యార్థులకు వైద్య చికిత్సలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా త్వరిత చికిత్స కేంద్రం డాక్టర్ ప్రేమ్ కుమార్, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ లక్ష్మీనారాయణ, హెల్త్ అసిస్టెంట్ విష్ణువర్ధన్, బాలసదనం వార్డెన్ రహమద్బి, ఎంవో అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, హెల్త్ అసిస్టెంట్ అనిత, మోహన్ రెడ్డి, ఆశా వర్కర్ సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టండి

**- జే టి సి తిరుపతి, బి కృష్ణవేణి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములో నేషనల్ హైవే రోడ్ లో ఇకనుంచి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలను చేపట్టాలని జేటిసి తిరుపతి, బి కృష్ణవేణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఆర్టీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను వారు పరిశీలించారు. తదుపరి ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను వారు పరిశీలించారు. ప్రమాదాల నివారణకు తగు సూచనలు కూడా ఇవ్వడం జరిగింది. మున్ముందు ప్రమాదాలు జరగకుండా నివారణ మార్గాలను అన్వేషించాలని, ప్రమాదాలను పూర్తిస్థాయిలో తగ్గించాలని, ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన సదస్సులను నిర్వహించాలని, నివారణ చర్యలు మాత్రమే ప్రమాదాలను రక్షిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాణి, ఆర్ టి ఓ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మాయిలు కరాటే లాంటి శిక్షణలు తీసుకోవాలి

**-ఎవరిపైన ఆధారపడకూడదు**
**తనను తాను రక్షించుకోవాలి**
**-అడ్వొకేట్స్ సుమలత, భార్గవి**

ధర్మవరం మేజర్ న్యూస్:ధర్మవరం పట్టణంలోని కళజ్యోతి సర్కిల్ నందుగల గడ్డం వెంకటమ్మ యతీరాజులు జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ మరియు ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో అవేరేనెస్ మరియు డోమాస్టిక్ వాయిలెన్స్ గురించి నేషనల్ లీగల్ వైస్ ప్రెసిడెంట్ అడ్వొకేట్ డాక్టర్ జుకూరు. సుమలత, అడ్వొకేట్ భార్గవి విద్యార్థులతో మాట్లాడుతూ...... చైల్డ్ ప్రొటక్షన్ కాల్ 1098 సంబందించిన విషయాలను తెలుపుతూ అలాగే అమ్మాయిలకు సెల్ఫ్ డిఫెన్స్ గురించి తెలుపుతూ అలాగే అమ్మాయిలు కరాటే లాంటి శిక్షణ తీసుకోవాలి. ఎటువంటి ఆధారం లేకుండ ఎవరిపై ఆధారపడకుండా ఒక అమ్మాయి తనను తాను ఎలా రక్షించుకోవాలని కొన్ని కరాటే ప్రదర్శనలను విద్యార్థినులకు చూపిస్తూ వారిలో మానసిక దైర్యాన్ని నింపేలా ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. అలాగే అక్కడ ఉన్న పరిసరాలను పరిశీలించి అక్కడ ఉన్న సమస్యలను విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకుని ఆ సమస్యలపై ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కమీషన్ తరపున ప్రభుత్వానికి పిర్యాదు చేసి విద్యార్థునులు చెప్పిన సమస్యలను పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కమిషన్ సభ్యులు, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు మరియ ప్రభుత్వ పాఠశాల సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.




## డ్రైనేజీల శుభ్రతకు ప్రత్యేక కృషి

**-పర్యవేక్షించిన కమిషనర్, టిడిపి నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని 17వ వార్డులో పూడకపోయిన డ్రైనేజీలను మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, టీడీపీ నాయకులు పారిశుద్య కార్మికులతో గురువారం శుభ్రం చేయించారు. బుధవారం వార్డులో సుపరి పాలన తొలిఅడుగు కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్లినప్పుడు డ్రైనేజీలు పూడకపోయి దుర్వాసన వెదజల్లడంతోపాటు దోమల బెడద ఉందని స్థానికులు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తెచ్చారు. వెంటనే సమస్య పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు టీడీపీపట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, నాయకులు సంధారాఘవ, నాగూర్హుస్సేన్, జింకాపురుషోత్తం, కొత్తపేట ఆది, నాగూర్ హుస్సేన్,రేనాటి శీన, చట్టాల క్ష్మీనారాయణలు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, డీఈ వీరేశ్ తో కలిసి వార్డులో పర్యటించి అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీలను శుభ్రం చేయించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారు.

## రేకులషెడ్ నిర్మాణానికి రూ.3 లక్షల విరాళం



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశ వస్వామి ఆలయ ఆవరణంలో పలు కార్యక్రమాలు నిర్వహిం చేందుకు, ప్రసాద వితరణశాల కోసం రేకుల షెడ్ నిర్మాణానికి పట్టణ బ్రాహ్మణసంఘం నాయ కులు విరాళాన్ని అం దజేశారు. ఈ విరాళాన్ని గురువారం ఆలయ అడహక్ కమిటి చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్, ఆలయ ఈఓ వెంకటేశ్లలకు అందజేశారు. దీంతో బ్రాహ్మణ సంఘం నాయకులకు ఆలయ చైర్మన్, ఈఓలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బ్రాహ్మణసంఘం పట్టణ అధ్యక్షులు లక్ష్మీపతి, కార్యదర్శి విజయరాఘవేంద్ర, సభ్యులు శ్యామరావు, శివ, పనిరాజ్, కిశోర్, జయసింహ, శేషు, మణి, విజయ్కుమార్ పాల్గొన్నారు

## విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



**ధర్మవరం మేజర్ న్యూస్:** విద్యార్థినిలు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని సాయినగర్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ శ్వేత పేర్కొన్నారు. పట్టణంలోని బాలసదన్ హాస్టల్లోని 22 మంది విద్యార్థినిలకు వైద్యులు శ్వేత, ప్రేమ్ కుమార్ కల్యాణి, లక్ష్మీనారాయణలు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థిని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు విష్ణువర్ధన్, అనిత, మోహ న్రెడ్డిబాలసదన్ వార్డెన్ రహమత్బే, మెడికల్ ఆఫీసర్ అసిస్టెంట్ అన్న లక్ష్మీనారాయణ, ఆశాకార్యకర్త సరస్వతి పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలి..



**రామగిరి మేజర్ న్యూస్:** విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలి అని ఆర్డిటి మామిళ్ళపల్లి ఏరియా ఏటియల్ పద్మావతి పేర్కొన్నారు. గురువారం మామిళ్ళపల్లి ఏరియా పరిధిలోని కనగానిపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు ఆర్డిటి వారి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికలకు జీవన నైపుణ్యాలలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి కావలసిన వివిధ అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి ఆర్ వై డి టి సిబ్బంది ధనలక్ష్మి , ఆర్డి టి సిబ్బంది మురళి, శ్రీరామకృష్ణ, టిటిఎం వెంకటేష్ మరియు పాఠశాల ఎస్ఓ నరసమ్మ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు అన్న క్యాంటీన్‌కు ఎమ్మెల్యే పరిటాల సునీత భూమి పూజ



**రాప్తాడు మేజర్ న్యూస్** :మండల కేంద్రంలో అన్న క్యాంటీన్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నామని మండల కన్వీనర్ పంపుకొండప్ప అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పరిటాల సునీత హాజరవుతారని మండలంలోని తెదేపా కార్యకర్తలు నాయకులు అధికారులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన తెలిపారు .

## పన్నుల వసూళ్లకు వచ్చే అధికారులు అపరిశుభ్రత పై పట్టించుకోరా.?

### – ఏమైనా అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం

తలుపుల, మేజర్ న్యూస్ : తలుపుల మేజర్ పంచాయతీ లోని ప్రకాష్ నగర్ లో వందల కుటుంబాలు నివాసం ఉన్నారు. అయితే కాలనీలో కుటుంబాల చేత పంచాయతీ సచివాలయ ఉద్యోగులు పన్నులు చెల్లించాలని భలే డిమాండ్ చేస్తారని... కానీ కాలనీలో అపరిశుభ్రత పేరుకుపోతున్న పట్టించుకోవడం మానేసారంటూ ప్రకాష్ నగర్ కాలనీ వాసులు మండిపడుతున్నారు. సచివాలయ ఉద్యోగు ల పనితీరు పై, పారిశుద్ధ్య కార్మికుల నిర్లక్ష్యం కారణంగా కాలనీవాసులు దుమ్మెత్తిపోస్తున్నారు. పంచాయతీలోని మెయిన్ బజార్లో పారిశుద్ధ్య కార్మికులు చెత్తను ఉల్చడం తరలించడం జరుగుతుందని కానీ ప్రకాష్ నగర్ అంటేనే వారికి చిన్న చూపు అంటూ ఆరోపించారు. కాలనీలో చెత్త పేరుకు పోతున్న సచివాలయం సిబ్బంది చూసి చూడనట్టు ఉంటున్నారని వాపోయారు. అందరిలాగే తాము కూడా పనులు చెల్లిస్తామని, కానీ ప్రకాష్ నగర్ అంటే ఎందుకంత చిన్న చూపు అంటూ ఉద్యోగుల పట్ల తీవ్ర ఆవేదనతో ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రమణ ప్ప నాయుడు ను వివరణ కోరగా ప్రతిరోజు ఆ కాలనీకి ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రప రుస్తామని తెలిపారు.

## పులమతిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



లేపాక్షి మేజర్ న్యూస్:లేపాక్షి మండలంలో పులమతి పంచాయతీ లో గురువారం లేపాక్షి మండల అధ్య క్షులు వెంకటాపురం అభి ఆధ్వర్యంలో గురువారం సుపరి పాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రథమంగా బస్టాండులో ఉన్నటువంటి ఆంజనేయస్వామి విగ్రహానికి పూజా కార్యక్రమం నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం టిడిపి ప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ కార్యక్రమాన్ని పార్టీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మీకు ఏ సమస్య ఉన్నా కూడా ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు మీ ఇంటి దగ్గరకు వస్తారని, మీ సమస్యలు ఏమైనా ఉంటే వారికి తెలియ జేస్తే సమస్యను ఆఫీస్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తారని తెలిపారు. తరువాత నాయకులు ఆధ్వర్యంలో పులమతి లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆనంద్, జయప్ప, మారుతి ప్రసాద్, ప్రకాష్, వెంకటేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయండి.. ఈయూ

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణం లోని ఆర్టీసీ డిపో ఆవరణలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిపో ప్రచార కార్యదర్శి హరి కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ధర్నా కార్యక్రమం ఏపీపీ టీడీ కదిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కే దివాకర్, ఎం కొండారెడ్డి ఆధ్వ ర్యంలో జరుగుతుందన్నారు. ధర్నా కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సి. నబి రసూల్, సత్యసాయి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీవైపి రావు, కుంచుపు శ్రీనివాసులు, సి వి పి ఆర్ ఎస్ రెడ్డి, పిశంకరప్ప, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. ఆర్టీసీ సంస్థలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు వివరించారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించే ముందు కొత్త బస్సులు కొనుగోలు తో పాటు, సిబ్బంది నియామకాలు చేపట్టాలన్నారు. ఉన్న సిబ్బందికి ప్రమోషన్లు కల్పించాలని కోరారు. వీటితోపాటు ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రాంప్రసాద్ నాయక్‌ను సంఘ సేవ అవార్డుకు ఎంపిక చేయాలి



కదిరి టౌన్, మేజర్ న్యూస్:కదిరి డివిజన్ పరిధి లోని గిరిజన సమస్యలు, ఎస్సీ, ఎస్ టి మానిటరింగ్ కమిటీ సభ్యులు రెండు దశాబ్దాలుగా వారి సమస్యల పరిష్కారం, అభ్యున్నతికి పాటుపడుతున్నారు.. అలాంటి నాయకుడికి వచ్చే స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అవార్డు ను రాంప్రసాద్ నాయకులు ఇవ్వాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే రాంప్రసాద్ నాయక్ గిరిజన విద్యార్థి హక్కుల పోరాట సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు గా కొనసాగుతూ విద్యార్థుల సమస్యల పట్ల ఆయన క్షమిస్తున్నట్లు గిరిజన సంఘం నాయకులు తెలిపారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి సంఘసేవ పురస్కారం అందజేస్తే మరింతగా సేవ చేస్తారని తెలిపారు.

# చదివే ప్రతి విద్యార్థికి తల్లి ఖాతాలో రూ.13 వేలు

### – త్వరలోనే రైతుల ఖాతాల్లో తొలి విడతగా అన్నదాత సుఖీభవ జమ
### – ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
### – సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఇంట్లో చదివే ప్రతి విద్యార్థి కి వారి తల్లి ఖాతాలో రూ.13 వేలు తల్లికి వందనం పథకం ద్వారా ప్రభుత్వం జమ చేస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తుమ్మలకుంట్ల పల్లి పంచాయతీలోని తుమ్మలకుంట్ల పల్లి , తాటిమేకలపల్లి, పెద్దసానివారిపల్లి గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటి కార్యక్రమానికి వెళ్లారు."సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి కూటమి ప్రభుత్వం" అనే కార్యక్రమంలో భాగంగా భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. వారి నుంచి పల్లె సింధూర సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ప్రజలకు వివరించారు.

**విద్యార్థులకు గణితం బోధించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

తుమ్మలకుంట్ల పల్లి ప్రభుత్వ పాఠశాలలో 2వ తరగతి, 4వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గణితం బోధించారు. గణితం లో స్థానం విలువ , ముఖ విలువ గణితాన్ని విద్యార్థులకు ఎమ్మెల్యే బోధించారు. ప్రభుత్వం నుంచి పాఠ్య పుస్తకాలు, బ్యాగులు విద్యార్థులందరికీ అందాయా అని ఎమ్మెల్యే పల్లె సింధూర విద్యార్థు లను అడిగి తెలుసుకున్నారు .తుమ్మల కుంట్లపల్లి లో ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా సుధాకర్ నాయుడు



అనే గొర్రెల కాపరికి చెందిన గొర్రెలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కూటమి పార్టీల నాయకులు మండల టీడీపీ కన్వీనర్ జయ చంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి, సర్పంచ్ శ్రీదేవి రవి నాయుడు, రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్ ,టీడీపీ నాయకులు శ్రీరాములు, వెంకటాపురం సర్పంచ్ శంకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు ,టిడిపి సీనియర్ నాయకులు తుమ్మల మహబూబ్ బాషా డాక్టర్ జాకీర్ అహ్మద్ , రాజారెడ్డి, జయమ్మ, బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డి, బోయ శివారెడ్డి, హరూన్, ముని నాయుడు, వెంకటేష్ నాయుడు, జనార్దన్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాసులు, కుర్లి గంగిరెడ్డి, కంచి సురేష్, ఇర్ఫాన్, ఇర్షాద్, ఆంజనేయులు ,గొల్లపల్లి లక్ష్మీ నారాయణ రెడ్డి, సోమశేఖర్ అంజి కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హేమావతిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

అమరాపురం మేజర్ న్యూస్ జులై 03: మండల పరిధిలోని హేమావతి గ్రామంలో గురువారం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ కృష్ణమూర్తి మరియు ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకము తల్లికి వందనము, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ పరీక్షలు నెలకొల్పడం వంటి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ప్రజల నుండి వచ్చిన సమస్యల గురించి తాగునీరు, విద్యుత్ సమస్య, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, రేషన్ కార్డులు, విద్యుత్ సమస్యలు, గ్రామాలలో సిసి రోడ్లు, వైద్య ఆరోగ్య సేవల గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని అసలు మండల కన్వీనర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్లు నవీన్ కుమార్, కృష్ణమూర్తి, క్లస్టర్ కో కన్వీనర్లు మంజు తారక్, చన్నప్ప, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, గొల్లమానపల్లి రామచంద్రప్ప, పంచాయతీ కన్వీనర్ తిప్పాజ,



మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, రఘు, ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, పంచాయతీ ఉపాధ్యక్షులు రంగస్వామి, డీలర్ సంఘము ఉపాధ్యక్షులు రాయుడు, డైరెక్టర్లు విరుపాక్షి, రత్నాశ్రీ , ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచ్లు, పంచాయతీ ప్రధా న కార్యదర్శి, కార్యనిర్వహణ కార్యదర్శి, ఆయకట్టు సంఘం అధ్యక్షు లు, బూత్ ఇన్చార్జులు యూనిట్ ఇన్చార్జీలు డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు గౌడ రంగప్ప, మాజీ ఎంపీపీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలం లోని స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతు సేవ కేంద్రాలలో సిబ్బంది సకాలంలో రైతులకు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించి వారికి సేవలు అందించాలని కదిరి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సనావుల్లా పేర్కొన్నారు. ఈ సందర్భంగా నే వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న విత్తన వేరుశనగ కాయల పంపిణీ ,అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, గ్రామాలలో మట్టి నమూనాల సేకరణ, కౌలు రైతుల కార్డులు పంపిణీ, వేరుశనగ పంపిణీ పూర్తయిందని ఇందు కోసం సమావే ఏకకాలంలో ప్రారంభించి రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. రైతు సేవ కేంద్రాలలో సిబ్బంది రైతులకు నిత్యం అందుబాటులో ఉండి వ్యవసాయ పంటలలో చీడపీడలు నివారణ తదితర అంశాల పట్ల రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ హక్, రైతు సేవ కేంద్రాల పని సిబ్బంది ఏఈఓ లు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనులు వేగవంతం..

### – పంచాయతీ కార్యదర్శి మమత



అమడగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, పోలీస్ స్టేషన్, సమీపంలోని పరిశుద్ధ పనులు గురువారం పారిశుద్ధ్య కార్మికులు ఎస్సీ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ పూడికతీత పనులు శుభ్రం చేశారు. మండల కేంద్రం లోని ప్రధాన రహదారి , పోలీస్ స్టేషన్ మీదుగా ప్రతి నిత్యం వాహనాలు, పాత చోదకులు వెళ్తూ ఉంటారు. అయితే డ్రైనేజీ నిండి, రోడ్డుపైనే ఓ మరవలా మురుగునీరు వెళ్తు దంతో కాలనీ వాసులతో పాటు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, సైతం ఆ మురుగునీరు వెంటే వెళ్లాల్సి ఉంటుంది. అయితే పంచాయతీ కార్యదర్శి మమత ఆధ్వర్యంలో డ్రైనేజీ పనులను వేగవంతం చేసి డ్రైనేజీ లో నెలకొన్న పూడుకు తీత , మరుగు నీరు పరిశుద్ధ కార్మికులు శుభ్రం చేయడంతో ఎస్సీ కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మమత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడో శనివారం స్వచ్ఛత సేవ కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా స్వచ్ఛ మండలం గా తీర్చిదిద్దుతున్నామని అందులో భాగంగా డ్రైనేజీ పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు. అంతేగాక ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందించి ఆదుకుంటున్న చంద్రబాబు

## –సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతమ్మకు వివరించిన తాటిచెర్ల గ్రామ ప్రజలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మా ఇంట్లో ఉన్న పిల్లలందరికీ తల్లికి వందనం డబ్బులు అందాయని, నాకు 1వ తేదిన ఇంటి వద్దకే రూ .4వేలు పింఛన్ అందించి పెద్ద కొడుకులా ఆదుకుంటున్న గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల గ్రామ ప్రజలు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు తెలియజేశారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 2వ రోజు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల బీ.సీ.కాలనీలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్తూ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ప్రతి ఇంటి వద్ద ఎంతో ఆప్యాయంగా పలుకరిస్తూ ఆహ్వానించారు. ఎమ్మెల్యే సునీత ఇంటింటికి వెళ్లి పథకాల పేర్లు చదువుతూ ఇందులో ఏవి వచ్చాయి.. ఏవి రాలేదు.. రాకపోతే దానికి కారణాలు ఏంటన్నది వివరిస్తూ ముందుకు సాగారు. దాదాపు అన్ని చోట్ల ప్రభుత్వం అందిస్తున్న పథకాల మీద సంతృప్తి కనిపించింది. అయితే గత ప్రభుత్వంలో తొలిగించిన పింఛన్లు, రేషన్ కార్డుల గురించి పలువురు ప్రస్తావించారు. వీటిన్నింటినీ రాసుకుని కచ్చితంగా త్వరలోనే మీకు పింఛన్లు, రేషన్ కార్డులకు అనుబంధంగా వచ్చే పథకాలన్నీ ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంతో పాటు గ్రామంలో సచివాలయం వద్ద రైతులకు కందులు పంపిణీ చేశారు. ప్రభుత్వం రైతులకు ఉచితంగా కందులు అందజేస్తోందని.. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క రైతు వేరుసెనగకు అంతర పంటగా లేదా పూర్తి స్థాయిలో కంది సాగు చేసుకోవాలన్నారు. స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. అలాగే గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాల కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏఎన్ఎం వారికి అందుబాటులో ఉంటూ సూచనలు చేయాలన్నారు. మరోవైపు గ్రామంలోని పాఠశాలలో పిల్లలకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాల పై అంతటా సంతోషం కనిపిస్తోందన్నారు.

గ్రామస్థులు తెలిపిన వాటర్ ట్యాంక్ తో పాటు ఇతర సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం పార్టీలు చూసి పథకాలు అమలు చేస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుకున్న ప్రకారం ప్రతి ఇంటి స్పందన తెలిసే విధంగా యాప్ లో అప్ లోడ్ చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# కూటమి ప్రభుత్వంపై సంఘటిత పోరాటానికి సిద్ధంకండి

- ఏడాదిగా దళిత సామాజికవర్గంపై దాడులు – గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయండి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి – దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా ఎస్సీ సెల్ ముందుండాలి
- 15 నుంచి ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు మోసాలను వివరించండి..
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపు..

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంపై సంఘటిత పోరాటానికి సిద్ధం కావాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు అధ్యక్షతన ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళిత సామాజిక వర్గంపై దాడులు అధికమయ్యాయని అన్నారు. పార్టీలో ఎవరికైనా విభేధాలు ఉంటే పక్కన పెట్టి క్షేత్రస్థాయి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో దళితులకు పెద్దపీట వేశారన్నారు. దళిత మహిళను హోంమంత్రిని చేశారని గుర్తు చేశారు. 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీల సంక్షేమం కోసం ఏకంగా రూ.70 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. దేశ చరిత్రలో "నా ఎస్సీ, నా ఎస్టీ" అంటూ దళితులను అక్కున చేర్చుకున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పరితపించిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా విజయవాడలో 205 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించారన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులు అధికమయ్యాయని, అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దళితులు, గిరిజ నులు పట్టుకొమ్మలని అన్నారు. రానున్న రోజుల్లో మండల, గ్రామ స్థాయిలో ఎస్సీ సెల్ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మరో ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని, ఆ ఎన్నికల్లో వైసీపీ సత్తా ఏమిటో చూపించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు కూడా వేయకుండా చేయడం కోసమే రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలపై దాడులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. దళితుల్లో నాయకత్వం లేకుండా చూడాలన్న కుట్ర జరుగుతోం దని, అందులో భాగంగానే మాజీ ఎంపీ నందిగం సురేష్‌పై కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. ఇలాంటి తరుణంలో ప్రతి ఒక్కరూ వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈనెల 15వ తేదీ నుంచి గ్రామగ్రామానికి వెళ్లి ప్రజలకు చంద్రబాబు చేసిన మోసాలను వివరించాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



# ఆరోగ్యమే మహాభాగ్యం..

## – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని క్షయ వ్యాధి గ్రస్తులతో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా క్షయ వ్యాధి నివారణ శాఖ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టిక ఆహార పదార్థాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో 1172 మంది టీబీ పేషెంట్లు చికిత్స పొందుతున్నారన్నారు. వారికి జిల్లాలో గల రెండు కంపెనీల సహకారంతో పౌష్టికాహారం ఆరు నెలల చొప్పున అందించనున్నారు. ప్రతి పేషంటు పౌష్టికాహారంతో పాటు క్రమం తప్పకుండా మందులు కూడా తీసుకోవాలని,అలాగే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. క్షయ వ్యాధి రోగులకు 1 కేజీ కంది బేడలు, 1 కేజీ రాగి పిండి, 1 కేజీ గోధుమపిండి, 1 కేజీ శెనగ పిండి, 1 కేజీ వేరుశెనగ నూనె, 30 కోడిగుడ్లు, 250 గ్రాముల చిక్కి బర్ఫీలు, 1 కేజీ శనగలు, 8 రకాల పౌష్టికాహార పదార్థాల కిట్లను కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో స్పాన్సర్స్ సింగ్వా కంపెనీ ప్రతినిధులు శ్రీరాములు, ఏజీఅండ్పి కంపెనీ ఆదిత్య, డిఎస్ఓ వంశీకృష్ణ, డిసిహెచ్ఎస్ డాక్టర్ మధుసూదన్, డిఎల్ఏటిఓ డాక్టర్ ఎస్ఏ సునీల్ కుమార్, ఎంఓడిటి డాక్టర్ గాయత్రి, టీబి సిబ్బంది టీబి పేషెంట్స్ పాల్గొన్నారు.

# నేడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

చిలమత్తూరు, మేజర్ న్యూస్: హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు నేడు ఉదయం 10 గంటలకు చిలమత్తూరు మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు పూజా కార్యక్రమాలు అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ ఎగువింటి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమానికి మండలం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు, అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఒక వరం

- గుద్దిటీ సోమదాస్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఒక వరంలాగా లభిస్తాయని ముఖ్య అతిథి గుద్దిట్టి సోమదాసు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కేశవనగర్లో గల సోమదాసు వైట్ హౌస్ లో మెహర్ బాబా శాశ్వత వైద్య శిబిరముల సేవా సంస్థను వారు ప్రారంభించారు. ఈ శిబిరంలో రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈ శిబిరానికి ప్రభుత్వ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి వ్యక్తిత్వ మానసిక వికాస నిపుణులు లీలా మనోహర్, అధ్యాపకురాలు కుమారి, బిఎస్సార్ బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం మేరీ వర కుమారి తదితరులు పాల్గొని శిబిరం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ శిబిరం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సొసైటీ సామాజిక విభాగం సలహాదారులు, రెడ్ క్రాస్ సంస్థ డాక్టర్ సత్య నిర్దారన్ అధ్యక్షతన నిర్వహించారు. తదుపరి వారు మాట్లాడుతూ రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలను 50 మందికి నిర్వహించడం జరిగిందని, తద్వారా వారి యొక్క రక్తం యొక్క గ్రూపు తెలుసుకోవడం జరిగిందన్నారు. దీంతో ఈ రక్త గ్రూపు వలన ఇతరులకు రక్తం ఇచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నెల నాలుగవ తేదీ నుండి పట్టణంలోని కళాశాలల్లో కూడా రక్త పరీక్షలు చేయనున్నామని తెలిపారు. అలాగే ప్రతిరోజు బీపీ చెక్ అప్ కూడా ఉచితంగా



నిర్వహిస్తామని తెలిపారు. భవిష్యత్తులో వృద్ధుల కోసం, దివ్యాంగుల కోసం రక్త పరీక్షల శిబిరాలను ఏర్పాటు చేస్తామని రెడ్ క్రాస్ సంస్థ నాయకులు పోలా ప్రభాకర్ తెలిపారు. అనంతరం రక్త పరీక్షల శిబిరాల ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా నితిన్ సాయి, రవీంద్ర అనే విద్యార్థి ప్రథమ బహుమతి రాగా, రెండవ బహుమతి టి గణేష్, మూడో బహుమతి మనీ, నాలుగవ బహుమతికి ఎంపిక కావడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మెహర్ బాబా, ప్రేమికురాలు సుజాత, పోలా ప్రభాకర్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చక్కెర వ్యాధి, థైరాయిడ్ ఉచిత పరీక్ష శిబిరాలు

- సాంస్కృతిక మండలి, ఇన్నర్ వీల్ క్లబ్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాంస్కృతిక మండలిలో ఈ నెల ఆరవ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత చక్కెర వ్యాధి, థైరాయిడ్ పరీక్ష శిబిరమును నిర్వహిస్తున్నట్లు సాంస్కృతిక మండలి అధ్యక్షులు ఎస్ ప్రసన్నకుమార్, కార్యదర్శి సోలిగాళ్ళ వెంకటేశులు, క్యాంపు చైర్మన్ రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు సాంస్కృతిక మండలిలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శరీరంలో గండికోట ఆస్పటల్ ఆధ్వర్యంలో డాక్టర్ జి రాజశేఖర్ రెడ్డి రోగులకు వైద్య పరీక్షలను నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేస్తారని తెలిపారు. అంతేకాకుండా ఈ శిబిరంలో షుగర్ రోగులకు ఎఫ్బిసి, పి పి బి ఎస్, హెచ్ బి ఏ ఐ సి,



అదేవిధంగా థైరాయిడ్ రోగులకు టీ 3, టి 4, టి ఎస్ హెచ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించబడునని తెలిపారు. ఈ శిబిరానికి వచ్చువారు ఏమీ తినకుండా ఏమి త్రాగకుండానే ఉదయం 7 గంటలలోపు శిబిరమునకు హాజరుకావాలని తెలిపారు. ఈ సదవకాశాన్ని ధర్మవరం ప్రజలు సద్వినియోగం చేసుకోవలసినదిగా వారు తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 789345233 లేదా 9 44060247 లేదా 9440286540 కు సంప్రదించవచ్చునని తెలిపారు.

## టిడిపి అభివృద్ధిపై ప్రజల నుంచి విశేష స్పందన

- ఆయకట్ట చైర్మన్ లక్ష్మీనారాయణ రెడ్డి



**రామగిరి మేజర్ న్యూస్:** సంక్షేమ పథకాలు అభివృద్ధిపై ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది అని నీటి ఆయకట్ట చైర్మన్ లక్ష్మీనారాయణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పేరూరు గ్రామంలో రాప్తాడు నియోజకవర్గ శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలోభాగంగా డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను గూర్చి వివరించడం జరిగింది .అలాగే వారికి అందిన ప్రభుత్వ పథకాలను గూర్చి వివరాలను నమోదు చేసుకున్నారు. అభివృద్ధిపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించారు. ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని నమోదు చేసుకున్నారు. ప్రజల స్పందనలను పై టిడిపి యాప్ లో నమోదు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ టైలర్ నరసింహులు , మండల క్లస్టర్ కో కన్వీనర్ చిత్తరంజన్, గ్రామ కమిటీ అధ్యక్షులు వడ్డీ సుబ్బు, ప్రచార కార్యదర్శి కే నాగరాజు, బూత్ కన్వీనర్ ద్రోణాద్రి, దాదు, చాందు తెలుగుదేశం పార్టీ నాయకులు ఇనాయతుల్లా, బెస్త మల్లికార్జున, ఆదెప్ప స్వామి, జన్నాపులు దండోరా శ్రీరాములు, కె. శ్రీనివాసులు, వడ్డీ కన్నా, యానిమేటర్ సుబ్రమణ్యం , టిడిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**హిందూపురం మేజర్ న్యూస్:** - స్థానిక రోటరీ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు కమిటీ ఎన్నికకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇన్సులేషన్ జిల్లా గవర్నర్ కేశవరెడ్డి, సహాయ గవర్నర్ సుమంత్ నంబూరి ఆధ్వర్యంలో జరిగిన నూతన కమిటీ సభ్యులను ప్రకటించారు. అధ్యక్షులుగా కళ్యాణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ గౌడ్, ట్రెజరర్ గా విజయ్ కుమార్ లను ప్రకటించారు. అదేవిధంగా ఇన్నర్ వీల్ నూతన కమిటీ జిల్లా ఎడిటర్ గా స్వాతి రెడ్డి, అధ్యక్షురాలుగా శ్రీలక్ష్మి, కార్యదర్శిగా స్వాతి విజయ లను ఎన్నుకొని ప్రకటించారు. అనంతరం రెండు కమిటీల నూతన సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నూతన కమిటీ ఎన్నుకోవడం వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది ,2025 -26 సంవత్సరంలో కూడా కమిటీ సభ్యులు క్లబ్ ఆధ్వర్యంలో సేవలు అందించాలని సభ్యులు కోరారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## తాడిమర్రిలో కొలువుతీరిన పీర్లు

**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** తాడిమర్రి గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పీర్ల పండుగ గురువారం ఘనంగా ప్రారంభమైంది. పండుగలో భాగంగా ప్రధానమైన పీర్లు కొలువుతీరడంతో గ్రామం అంతా పండుగ శోభను సంతరించుకుంది. సంప్రదాయబద్ధంగా కుళ్ళాయి స్వామి , అటుకులప్ప , దదేము పీర్లను ఊరేగింపుగా తీసుకువచ్చి, ప్రత్యేకంగా అలంకరించిన పీర్లమండపంలో ముల్లాసాబ్ ముర్షుజా కొలువుతీర్చారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పీర్ల వద్ద ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు పీర్లను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. పీర్ల పండుగ ముస్లింల పండుగ అయినప్పటికీ, తాడిమర్రిలో హిందూ, ముస్లిం భక్తులు కలిసికట్టుగా ఈ పండుగను జరుపుకోవడం ఇక్కడి మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. పీర్ల పండుగ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తుల సౌకర్యార్థం గ్రామ పంచాయతీ, పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారు. పీర్ల పండుగ 5 రోజుల పాటు జరగనుంది.



## సుపరిపాలనలో తొలి అడుగుకు విశేష స్పందన..

-తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రియతమ నేత రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు రామగిరి మండలం నసనకోట పంచాయతీలోని కొత్త గేరి గ్రామంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా టిడిపి ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కు విశేష స్పందన లభించింది అని తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు పేర్కొన్నారు. డోర్ టు డోర్ అనే కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించి వారి ప్రతిస్పందనను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ డిపోతన్న, బూత్ కన్వీనర్ ఎల్ శివానంద, కో కన్వీనర్ టి శ్రీనివాసులు, టిడిపి నాయకులు చిగిచెర్ల రవణ, బైనేని నరేంద్ర, గోనుగుంట్ల వేణు, సాకే ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సుబ్బారావు పేటలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

-హాజరుకానున్న ఎంపీ బీకే, పరిటాల శ్రీరామ్

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మండలంలోని సుబ్బారావు పేట గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోతుకుంట లక్ష్మన్న, విజయసారథి చౌదరిలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి క్లస్టర్ బూత్ ఇన్చార్జు లు మండల నాయకులు కార్యకర్తలు టిడిపి అభిమానులు భారీ ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## సమస్యల పరిష్కారం చేస్తాం

- పీపుల్ హ్యూమన్ రైట్స్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పీపుల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి మాట్లాడుతూ మానవ హక్కుల భంగం కలగకుండా వారి స్వేచ్ఛను అడ్డుకునే ప్రయత్నం చేస్తే అన్యాయాన్ని గాని అక్రమాలను గాని వారికి భంగం కలిగించే విధంగా మా ముందుకి సమస్యను తీసుకొని వస్తే మా సమస్త మీ వెంట నడిచి ఆ సమస్యను పరిష్కారం చేసి మీకు తగు న్యాయం జరిగేలా చూస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ జె నాగేంద్ర మరియు స్టేట్ జనరల్ సెక్రటరీ అయినా జి. నారాయణస్వామి రాయలసీమ గౌరవ అధ్యక్షులు అయిన హైదర్ వలీ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో బి రామాంజనేయులు డిస్ట్రిక్ సెక్రటరీ, వై. రఘునాథ్ స్టేట్ సెక్రటరీ (లేబర్ వింగ్), బి. శివశంకర్ వైస్ ప్రెసిడెంట్, యు.నారాయణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, జి శ్రీనివాసులు స్టేట్ సెక్రటరీ (ఎంప్లాయి వింగ్) వీరు నూతన కమిటీగా ఏర్పాటు చేయడం జరిగింది. తాడిపత్రి కాన్స్టిట్యూఎన్సీ ప్రెసిడెంట్ పి ఆర్ మహారాజ్ వైస్ ప్రెసిడెంట్ ఎం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## వాహనాలను తుక్కు చేస్తున్న దొంగల అరెస్ట్

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఓబులాపురం మైనింగ్ పరిధిలో వివాదాస్పదంగా ఉన్నా సీబిఐ సీజ్ చేసిన వాహనాల యంత్రాలను తుక్కుగా మార్చి నగదు రూపంలో సొమ్ము చేసుకుంటున్నా దొంగలను ఏడుగురిని అరెస్టు చేసినట్లు రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ, హీరేహాళ్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.. గతంలో వాహనాలను తుక్కుగా మార్చి పట్టుబడిన నేపథ్యంలో మరో మరు సంచలనంగా మారిన ఓబులాపురం మైనింగ్ వివాదాస్పదంగా మారింది. ఈ క్రమంలోనే బుధవారం, కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఏడు మందిని అరెస్ట్ చేసి , విచారించారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలను పెంచాలి

### – అర్బన్ ఎమ్మెల్యేకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలను పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు.ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు గురువారం అనంతపురము అర్బన్ శాసనసభ సభ్యులు దగ్గుపాటి ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ కార్మికులకు సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చెబుతుంటే ఒకే రంగంలో పనిచేస్తున్న కార్మికుల మధ్యలో వేతనం వ్యత్యాసం ఉండడం సరికాదన్నారు.నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతుంటే రూ .15 వేలతో కుటుంబాన్ని ఏ విధంగా పోషించాలన్నారు.అనేక మార్లు సమస్యలు పరిష్కరించాలని విన్నవించినా అధికారులు కమిటీలు,చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నార న్నారు. రూ.15 వేలు వేతనం ఇస్తున్నారనే సాకుతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదన్నారు.60 సం,,లు పూర్తి అయిన కార్మికులు ఒట్టి చేతులతో ఇంటికి వెలుతున్నారన్నారు.కనీసం వారి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలన్నార.ఈ సమస్యలపై తక్షణమే ప్రభుత్వంతో చర్చించి ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,కోశాధికారి వేణుగోపాల్, పాల్గొన్నారు.

## 9న జాతీయ కార్మిక సంఘాల సమ్మెకు సంపూర్ణ మద్దతు

### – ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. రామకృష్ణ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:**జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈనెల 9న దేశవ్యాప్తంగా జరుగనున్న సమ్మెకు భవన నిర్మాణ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి రామకృష్ణ పేర్కొన్నారు.గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘం ముఖ్యుల సమావేశం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డోన్ రామాంజనేయులు అధ్యక్షతన జరిగినది .ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వి. రామక్రిష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం శతాబ్దాల కృషితో సాధించిన 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ గా మారినప్పటినుండి కార్మికుల హక్కులు క్షీణించాయని తెలిపారు గత రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్:17 ద్వారా భవన నిర్మాణ కార్మిక సంష్కేమ బోర్డు నిర్వీర్యం చేసిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయం లో ఇచిన హామీలు విస్మరించిందని విమర్శించారు. ఇప్పటికైనా జీవో నెం:17ను రద్దు చేసి సంక్షేమ బోర్డు ను పునర్ధరించి జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న క్లైమ్ లకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఈ నెల 9 న జరగ బోయే జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు జిల్లా లో ఉన్న భవన నిర్మాణ కార్మికులు పెద్దయెత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ట్రెజరర్ శీనా, సహాయ కార్యదర్శి లక్ష్మన్న , ఉపాధ్యక్షులు సంజీవులు, శివయ్య, అక్బర్, సుబ్బయ్య, ఎర్రి స్వామి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

### చెత్త సేకరణను బాధ్యతగా చేపడదాం..

# పంచాయతీని పరిశుభ్రంగా ఉంచుదాం

### – రుద్రంపేట పంచాయతీ కార్యదర్శి యూ. హిదయతుల్లా

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** చెత్త సేకరణను ప్రతిరోజు క్రమం తప్పకుండా బాధ్యతగా నిర్వహించి... పరిశుభ్రతలో పంచాయతీని ఆదర్శంగా నిలపడానికి కృషి చేయాలని పారిశుధ్య కార్మికులకు రుద్రంపేట గ్రామపంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి యూ. హిదయతుల్లా సూచించారు. గురువారం ఆయన రుద్రంపేట పంచాయితీ పరిధిలోని ప్రధాన రహదారులపై ఉదయం 6 గంటల నుంచి పంచాయతీ కార్మికులు చేపడుతున్న చెత్త సేకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా హిదయతుల్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్రబి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద గ్రామ పంచాయతీలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడానికి ఎంతో కృషి చేస్తున్నా అన్నారు తెలిపారు.అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కూడా అర్బన్ పంచాయతీలను ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని అనేకమార్లు ఆదేశించారని, కావున పంచాయతీలో పారిశుధ్య కార్మి



కులు చెత్త సేకరణలో ఇంటింటికి తిరుగుతూ .. ఎక్కడ అపరిశుభ్రత, చెత్తాచెదారం పేరుపోకుండా శుభ్రంగా ఉంచాలని సూచిం చారు.

# హాస్టల్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### – వార్డెన్లు స్థానికంగా నివాసం ఉండాలి – జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టల్లో వసతి పొందుతున్న విద్యార్థుల పై వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి ఆదేశించారు. గురువారం స్థానిక బీసీ స్టడీ సర్కిల్లో ఏఎస్ డబ్ల్యూ ఓ లు , జిల్లా బీసీ వార్డెన్ల తో డిడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిడి కుష్బూ కొఠారి మాట్లాడుతూ హాస్టళ్ళు పున: ప్రారంభమయ్యాయని, హాస్టల్ పరిసరాలు, గదులు, నీటి ట్యాంకులు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. వార్డెన్లు క్రమం తప్పకుండా ప్రతిరోజు విధులకు హాజరుకావాలని, స్థానికంగానే నివాసం ఉండాలని, హాస్టల్ రికార్డులను ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. వర్షాకాలంలో హాస్టల్ పరిసరాలలో మొక్కలను నాటి పచ్చదనం పెంపొందించి... విద్యార్థులకు.. ఆహ్లాద వాతావరణం కల్పించాలని సూచించారు. విద్యార్థులను వార్డెన్లు కన్న బిడ్డల వలే చూసుకోవాలని, క్రమశిక్షణ అలవాటు చేయాలని సూచించారు. పిల్లలకు ఎవరైనా అస్వస్థతో ఉంటే గుర్తించి వెంటనే వైద్యం అందించాలని, విద్యార్థులకు దుస్తులకు బటన్లు, కుట్లు ఊడిపోయినచో వెంటనే సరి చేయాలని సూచించారు. హాస్టల్లో ఏదైనా సమస్య తలెత్తితే మా దృష్టికి తీసుకురావాలని



సూచించారు. హాస్టల్లో రాత్రివేళ వాచ్మెన్ డ్యూటీలు క్రమబద్ధతిలో వేయాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రేమ పూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. హాస్టళ్లకు జిల్లా కలెక్టర్ డి ఎం ఎఫ్ ఫండ్ కింద మంజూరు నిధుల మంజూరు చేసి మౌలిక సదుపాయం పనులను చేపడుతున్నారని, ఈ పనులను పర్యవేక్షిం చాలని సూచించారు. వార్డెన్లు తప్పనిసరిగా విద్యార్థుల పాఠశాలలను సందర్శించి విద్యా సంవత్సరంలో చదువులో వారి ప్రగతిని తెలుసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్ డబ్ల్యూఓలు సుభాషిని, గంగాద్రి, వార్డెన్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మస్తాన్, జిల్లా అధ్యక్షులు మారుతి ప్రసాద్, జిల్లా వ్యాప్తంగా వార్డెన్లు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో పేకాట రాయుళ్లు

పరిగి మేజర్ న్యూస్:ఓ నిర్మానుష్య ప్రాంతంలో కొంతమంది గురువారం సూర్యోదయం తర్వాత పేకాట ఆడుతున్నారు. పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న17మందిలో నలుగురిని అరెస్టు చేశారు మరో 13మందిపై కేసు నమోదు చేశారు. ఈ ఘటన మండలంలోని మోద పంచాయతీ బందార్లపల్లి శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం..పేకాట ఆడుతున్న సమాచారంతో తన సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. నిందితుల నుంచి రూ. 70,500నగదు, 19బైకులు స్వాధీనం చేసుకొనిబోయ రవీంద్ర లక్ష్మమ్మ గారి అశ్వత్తప్ప రాజేష్ నరసింహమూర్తి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత పేకాటతో భవిష్యత్తు జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. పేకాటలో ఆర్థికంగా నష్టపోతారని తెలిపారు. మండలంలోని గ్రామాలలో బెట్టింగ్, పేకా టలకు పాల్పడితే.. వారి సమాచారం పోలీసులకు ఇవ్వాలని, సమా చారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు.



## సుప్రీంకోర్టు నిర్ణయంపై హర్షం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సుప్రీం కోర్టు తొలిసారిగా తమ సిబ్బంది నియామ కాలు, పదోన్నతుల్లో షెడ్యూల్ కులాలు, తెగలకు రిజర్వేషన్ల విధానాన్ని అమలు చేస్తున్నామని ప్రకటించడంపై ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వివం రవిశంకర్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉన్న అన్ని రకాల ఖాళీలను భర్తీ చేయాలని , ప్రమోషన్లను ,కాన్ సీక్వెన్షియల్ సీనియారిటీ అమలు చేస్తూ పూర్తి అయ్యేలా చర్యలు చేపడుతుందని నమ్ముతున్నామని ఆయన తెలిపారు.

## పామిడిలో కొలువుదీరిన పీర్లు



పామిడి, మేజర్ న్యూస్: పామిడిలో పలు మకానాలలో పీర్లు కొలువుదీరాయి. హిందూ ముస్లింలు కలిసి ఐకమత్యంతో ఘనంగా మోహరం వేడుకలు జరుపుకుం టారు. ఈ వేడుకల్లో భాగంగా పీర్ల స్వాములను ప్రత్యేకంగా అలంకరిం చి కొలువుదీర్చి చక్కెరను సదివించి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోం ది. ఈ వేడుకలు ఐదు రోజుల పాటు ఎంతో ఘనంగా జరుపుకోవడం విశేషం.



# గొల్లపురం గ్రామంలో సతీష్ ప్రథమ వర్ధంతి

హిందూపురం మేజర్ న్యూస్:- రూరల్ మండల పరిధిలోని గొల్లపురం గ్రామంలో వైసిపి నాయకుల ఆధ్వర్యం లో వైసిపి పార్టీకి చెందిన సతీష్ ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు కార్యకర్తలు సమక్షంలో స్వర్గీయ సతీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అమర్ రహే సతీష్,అమర్ రహే సతీష్ అనే నినాదాలు చేశారు, స్వర్గీయ సతీష్ జ్ఞాపకార్థం గా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వర్గీయ సతీష్ వైసీపీలో ఎంతో చురుగ్గా ఉంటూ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారని అలాంటి వ్యక్తి మృతి చెందడం ఇటు కుటుంబ సభ్యులకి అటు పార్టీకి తీరని లోటని అయినా ఆయన కుటుంబానికి పార్టీ అండదండగా ఉంటుందని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవరాజ్. వై సిపి సీనియర్ నాయకుడు తిప్పే రుద్రయ్య, ఉప సర్పంచ్ శివకుమార్, నాయకులు రంగనాథ్, శ్రీనివాసులు, గోపాల్, బాలప్ప ,శివ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని ఉపసంహరించాలని వినతి



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : యాక్షన్ కమిటీ (యూజెఏసీ) ఆధ్వర్యంలో, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు యావత్ భారత దేశంలో ఉన్న JAC లు సంబంధిత జిల్లాల కలెక్టర్ల కు, రాష్ట్ర గవర్నర్లకు వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని ఉపసంహరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది .. యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ జాఫర్ , సభ్యులు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని , కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు అన్యాయం చేస్తోందని తెలిపారు ..రానున్న రోజుల్లో వక్ఫ్ యాక్ట్ ఉపసంహరించేంత వరకు పలు రకాల నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు .ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు యొక్క అనుసరణలు , సలహా సూచనలు తీసుకుని ముందుకు సాగుతాం అని చెప్పారు ..ఈ కార్యక్రమంలో మేయర్ వసీం , అల్లి పీరా, ముఫ్తీ మెహబూబ్ రజా, హీరేహళ్ నదీమ్,రిజ్వాన్, సైఫుల్లా బేగ్ , జావేద్, యాసిర్, నవాజ్ , హాజీ పీరా , బంగారు బాషా, వలి,యూనిస్, షమ్ము, జిలాన్, జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు ..

# ఉచిత వాస్తు సలహాలకు విశేష స్పందన

## - ఆశ్రమ వ్యవస్థాపకులు, ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామి



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణ పరిధిలోని పెనుగొండ ప్రధాన రహదారి వద్ద ఉన్న శ్రీ భూమా నంద ఆశ్రమంలో ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామి ఆధ్వర్యంలో గురువారం ఆశ్రమంలో వాస్తు సమస్యలపై వచ్చిన వారికి స్వామీజీ ఉచిత వాస్తు సలహాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కర్ణాటక, ఏపీ, తెలంగాణ ప్రాంతాలకు చెందిన వారు ఆశ్రమంలో నిర్వహించిన ఉచిత వాస్తు సలహాలలో భాగంగా గృహ నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్స్, తదితర నిర్మాణాల కోసం అదేవిధంగా ప్రస్తుతం తాము నివసిస్తున్న ఇళ్లల్లో అదే విధంగా షాపులలో వాస్తు దోషాలతో ఇబ్బందులు పడుతున్న వారికి వాస్తు నివారణ కోసం వాస్తు సూచనలు సలహాలను ఇవ్వడం జరిగిందన్నారు. సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన వారికి ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించామని స్వామీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామీజీ శిక్ష బృందం, ఆశ్రమ సిబ్బంది, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ మీటర్లు ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలి

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంభూపాల్

## - శ్రీ శ్రీనగర్‌లో క్యూ ఆర్ కోడ్ ద్వారా ముఖ్యమంత్రికి ఫిర్యాదు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రజలపై విద్యుత్ బారాలు మోపెలా ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్మార్ట్ మీటర్ల ను అమర్చరాదని, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంభూపాల్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ నగర్ లో విద్యుత్ వారాలను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం దృష్టికి ఈ ప్రజా సమస్యలను తీసుకెళ్లేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదులు చేసేలా క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఇంటింటికి పంపిణీ చేసి ప్రజలు ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పించారు. సిపిఎం నగర కార్యదర్శి వి రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంభూపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సెకి ఒప్పందాలను రద్దు చేయాలన్నా రు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు భారాలపై ప్రభుత్వానికి అర్జీ పెట్టాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి రాకముందు లోకేష్ స్మార్ట్ మీటర్లను



పగలగొట్టండి విద్యుత్ ఛార్జీలు పెంచమని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి స్మార్ట్ మీటర్లు బిగింపు వేగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్లను కమర్షియల్ కనెక్షన్లకు బిగిస్తున్నారని తెలిపారు. సెల్ ఫోన్ లో క్యు ఆర్ కోడ్ ను క్లిక్ చేసి ప్రభుత్వానికి మీ వ్యతిరేకతను తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు వలి, ప్రకాష్, జీవ, కుమార్, రాఘవ, హరికృష్ణ, పాల్, మాబు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వైఎస్ఆర్సిపి నియోజకవర్గ యువత అధ్యక్షులు శేషాద్రి జన్మదిన వేడుకలు

మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి నివాసం వద్ద వైఎస్ఆర్సిపి నియోజకవర్గ యువత అధ్యక్షులు కురుబ శేషాద్రి జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ రామిరెడ్డి హాజరయ్యారు. ఈ వేడుకలలో భాగంగా మొదటగా నాయకులు ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు కేకును కట్ చేసి, అక్కడకు వచ్చిన నాయకులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ రామిరెడ్డి,మడకశిర నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు నరసింహ, బూత్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున, పబ్లిక్ సిటీ వింగ్ అధ్యక్షులు సికిందర్, సోషల్ మీడియా అధ్యక్షులు మాలే గౌడ్,పట్టణ ఉపాధ్యక్షులు గోపి, పట్టణ కార్యదర్శి



అంజలి, పట్టణ కార్యదర్శి బాలరెడ్డి టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ నాగేష్,ఏ గ్జిక్యూటివ్ నెంబర్ నరేష్ రెడ్డి, సురంగాల నాగరాజు,జిల్లేడు గుంట సీనియర్ నాయకులు మంజునాథ్, బాలకృష్ణారెడ్డి,,నాగభూషణ్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి,టీడీపల్లి రంగనాథ, గుండుమల నాగేష్, మంజునాథ్, ధను, చాంద్ బాషా, రంగస్వామి,జి ఆర్ రమేష్,హరి. వసంత,సాయి చరణ్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల భద్రతకు భరోసా..



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:- శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా సాయంత్రం వేళ వాహనాలు తనిఖీలు చేయడంతో పాటు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని జిల్లా ఎస్పీ వి.రత్న అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో గురువారం సాయంత్రం జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రధాన ఆధారులు, హైవేలలో వాహనాలను పోలీసు అధికారులు సిబ్బంది క్షుణ్ణంగా చెకింగ్ చేశారు. రోడ్డు భద్రత పై వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు తప్పని సరిగా వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేసే విధంగా శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులు చర్యలు చేపట్టారు.

# డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా..

## గ్యాంబ్లింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లావ్యాప్తంగా నేరాల నియంత్రణకు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేసేందుకు నిర్మానుషమైన ప్రదేశాల పై పోలీస్ సిబ్బంది ఈరోజు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టారు. బహిరంగంగా మద్యం సేవించడం , గ్యాంబ్లింగ్ ,అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు,గంజాయి వినియోగించిన వారిపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిగా పెట్టే విధంగా శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న శ్రీకారం చుట్టారు. అడవి ప్రాంతంలో పరిసరాల నిర్మాణస్య మైన ప్రాంతాల తో పాటుగా ఆయా పరిసర ప్రదేశాలలో, తోటల పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం,గంజాయి వినియోగం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ,ఇతర నేరాలు జరగకుండా డ్రోన్ కెమెరాల తో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.





# నరసాపురం గ్రామంలో జన సురక్ష

పరిగి మేజర్ న్యూస్: మండలపరిధిలోని పి.నరసాపురం పంచాయితీ లో ఆర్.బి.ఐ ఆధ్వర్యంలో కెనరా బ్యాంకు తరపున జనసురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 200 మంది గ్రామస్థులు పాల్గొన్నారు. ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించి వారికి సామాజిక భద్రతా పథకాలు పిఎంఎస్బివై పిఎంజెజెబివై పిఎం ఎపివై పథకాల గురించి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో కొల్లయ్య, పరిగి మండలం రమేష్, మాజీ మండల కన్వీనర్ గోవింద రెడ్డి, కార్యకర్త తిరుమలేష్. పంచాయితీ సెక్రెటరీ తిపన్న సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ఉచిత కందులు పంపిణీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఉచితంగా అందిస్తున్న కందుల కిట్లను గురువారం అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల గ్రామంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునీతమ్మ మాట్లాడుతూ రైతులు వేరుశనగ తో పాటు అంతరపంటగా వేరుశనగ సాగు చేయాలని సూచించారు. పట్టాదారు పాసుపుస్తకం కలిగిన ప్రతి రైతు రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉచితంగా కందులను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకట కుమార్, మండల టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# .గ్రామ అభివృద్ధికి సహకరించండి

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెద్దపల్లికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి గురువారం విచ్చేసి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ను మినిస్టరీ ఆఫ్ హెూమ్ బోర్డు మెంబర్ ముక్తియార్ భాష గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ముఖ్యంగా ప్రాథమిక హెల్త్ సెంటర్, విద్యుత్ సౌకర్యం, పెద్దపల్లి తండా లో నీటి సమస్య, గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడం తదితర అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

# అట్టహాసంగా టీడీపీ నాయకులు కుంచపు వెంకటేశులు జన్మదిన వేడుకలు

అనంతపురం, మేజర్ న్యూస్ : టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశులు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని వడ్డెర సంఘం జిల్లా కార్యాలయంలో కుంచపు వెంకటేశులు పుట్టినరోజు సందర్భంగా గజమాలతో ఆయనను టీడీపీ, వడ్డెర సంఘం నాయకులు, బంధు మిత్రులు సత్కరించి భారీ కేక్ కట్ చేయించారు. అనంతరం స్వీటు తినిపించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని బాలింతల వార్డులో బ్రెడ్లు, స్వీట్లను పంపిణీ చేశారు. అలాగే మీనాక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రంలో అంధులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలను వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, అలాగే జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. టీడీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లు రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతున్నారు. తెలుగుదేశం పార్టీలో తన ఊపిరి ఉన్నంత వరకు పార్టీ కోసం పని చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వడ్డే మంజునాథ్, దలవాయి వెంకటనారాయణ, తాడాల నాగభూషణం, అక్కులప్ప, వేణుగోపాల్, రవి, ఆర్కే రామకృష్ణ, ప్రసాద్, రామ్మోహన్, పుల్లారెడ్డి, శివయ్య, రాజు, కడియాల కొండన్న, రవి, ఉజ్జినప్ప, కొట్టాలపల్లి సుధాకర్, లక్ష్మన్న, వెంకటరాముడు, బ్రహ్మయ్య, భాష, భాస్కర్, సతీష్, కార్తికేయ, శ్రీనివాసులు, దేవేందర్ రెడ్డి, వెంకటప్ప, బాలాజీ, శ్రీధర్, గంగులకుంట రమణ, పల్లపు రాజు, ఎల్లప్ప, పరంధామ రెడ్డి, మస్తాన్, చంద్రమోహన్ గుప్తా, దేవల్ల హరి, ఆదినారాయణ, హనుమంతు, రఘు, మధు, రంగప్ప తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత విద్యకు తూట్లు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి..

- ఉచిత విద్య సీటు వచ్చిన 5వేలు చెల్లించాలని జిల్లాలో కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు హుకుం జారీ
- విద్య హక్కు చట్టాన్ని నీరుగారుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి
- జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు కి ఏఐఎస్‌బి ఆధ్వర్యంలో వినతి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విద్యా హక్కు చట్టాన్ని నీరుగారుస్తూ ఉచిత విద్య సీట్లకు తూట్లు పొడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వి జిల్లా విద్యాశాఖ అధికారి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృధ్వి మాట్లాడుతూ.. విద్య హక్కు చట్టం ప్రకారం ఉచిత సీట్లు పొందిన విద్యార్థులను,విద్యార్థి తల్లిదండ్రులను ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పుస్తకాలు యూనిఫామ్ లు పేరుట వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ముద్రించిన పాఠ్యపుస్తకాలు విక్రయించకూడదని నిబంధన ఉన్నప్పటికీ ఆ నిబంధనలను తుంగలో తొక్కి ఆ పాఠశాలల పేరుతో ముద్రించిన పుస్తకాలను విక్రయిస్తూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఉచిత సీటు వచ్చిన, మరోవైపు పుస్తకాలు యూనిఫామ్ విద్యార్థులకు అవసరమైన ఇతర సామాగ్రి తమ వద్దనే కొనుగోలు చేయాలని విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఉచిత సీటు వచ్చిన 5000 రూపాయలు చెల్లించాలని కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థి తల్లిదండ్రుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు . ఉచిత



సీటు పొందిన వారికి ప్రభుత్వం ఫీజు ఇవ్వడం లేదని అందుకే తాము పుస్తకాలకు, యూనిఫామ్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నామని పాఠశాల యాజమాన్యం చెప్పడంపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. విద్య హక్కు చట్టాన్ని నీరుకాస్తూ పాఠశాలల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు విక్రయిస్తూ ఉచిత విద్య సీట్లకు తూట్లు పొడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు శ్రీకారం చుడతామని డీఈఓ కి ఏఐఎస్ బి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు విజయ్, అశోక్, హర్షవర్ధన్,కొండారెడ్డి, అరుణ్‌కుమార్, కుల్లాయి స్వామి పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకుల పాఠశాలలకు అదనపు సీట్లు కేటాయించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కరువుకు నిలయమైన, మాదిగలు అత్యధికంగా ఉన్న ఉమ్మడి అనంతపురం జిల్లాలో మాదిగ విద్యార్థుల చదువుల కోసం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025- 26 విద్యా సంవత్సరానికి గాను అదనపు సీట్లు కేటాయించాలని సత్యసాయి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి గురువారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి, ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులకు, రాష్ట్ర గురుకులాల సొసైటీ సెక్రెటరీకి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో మాదిగలు పేదరికంతో ప్రైవేట్ పాఠశాలల్లో చదివించే ఆర్థిక స్తోమత లేక, ప్రభుత్వ పాఠశాలలో చదివించాలంటే రోజు కూలి పనికి వెళ్తున్న వారికి .. పిల్లలకు చార్జీలకు డబ్బులు లేక , బాగోగులు చూసుకునే సమయం లేక తమ పిల్లలను అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో చదివించడానికి మొగ్గు చూపుతున్నారని, ఉమ్మడి అనంతపురం జిల్లాలో మాదిగ విద్యార్థులకు మెరుగైన విద్య, వసతులు పొందాలంటే అంబేద్కర్ గురుకుల పాఠశాలలే ప్రధానమని, మెరిట్, ర్యాంకులతో కాకుండా ఎక్కువ మంది విద్యార్థులకు సీట్లు కేటాయించేలా.. రెండు జిల్లాల కలెక్టర్లు చొరవ చూపి ... అదనపు సీట్లు పెంపుకు చర్యలు తీసుకోవాలని కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు.

# స్థలం వివాదంలో ఘర్షణ... వ్యక్తి మృతి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం ఇరువెందుల గ్రామంలో ఘోరం చోటు చేసుకుంది. గ్రామంలో దాసరి , మైలే రెండు కుటుంబాలు స్థలం విషయంలో ఘర్షణ పడగా ఇరువర్గాలకు సర్ది చెప్పడానికి వెళ్లిన మైలే శంకరయ్య(62) అనే వ్యక్తికి తలకు దెబ్బలు తగలడంతో అక్కడిక్కడే మృతి చెందారు.మరో ఆరు మందికి గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలియజేశారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలియజేశారు. గ్రామంలో ఏటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఇరువెందుల గ్రామంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

# సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభం

లేపాక్షి, మేజర్ న్యూస్ : సదరం సర్టిఫికెట్ పొందడం కొరకు ముందస్తు స్లాట్‌లు కొరకు ఆధార్ కార్డు, ఆధార్ లింక్డ్ మొబైల్ నెంబర్ తీసుకుని వెళ్లి ప్రధానోపాధ్యాయులు జీ వి సుబ్బారావు ఈ నెల 3 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో,మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. సదరం సర్టిఫికెట్లు ఉండడంవల్ల విద్యార్థుల కు అందవలసిన అన్ని రకాల సౌకర్యాలు అందుతాయని, తల్లిదం డ్రులు స్లాట్లు బుక్ చేసు చేసుకోవాలని లేపాక్షి మండలం పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు జీ వి సుబ్బారా వు, ప్రత్యేక ఉపాధ్యాయులు పఠాన్ బాబాద్దీన్ ఖాన్ తెలియజేశారు

# ముస్లింల సంక్షేమానికి కృషి- ఎమ్మెల్యే

కదిరి టౌన్, మేజర్ న్యూస్:ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అలాగే కదిరి నియోజకవర్గం లోని ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఏ- దారుల్- ఉలూమ్- పుర్కానియా మసీదు నందు జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ముస్లిం సమాజానికి తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలని కోరారు. అలాగే మైనార్టీ కార్పొరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రుణాల మంజూరు చేయడం జరుగుతోందని తెలియజేశారు. 450 మంది కి రుణాల మంజూరు కావడం జరిగిందని, ఇంకా ఎంతమంది దరఖాస్తు చేసుకున్న అర్హతను బట్టి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. నియోజకవర్గంలోని అలాగే ముస్లిం మైనార్టీల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు తయారు చేసి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మైనార్టీల విద్యార్థుల కోసం పాలిటెక్నిక్ కళాశాల, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాలు పూర్తవుతున్నాయని తెలిపారు. మైనార్టీ సోదరులు టిడిపి ప్రభుత్వం చేస్తున్న మంచిని ఈ గ్రహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజన్న, పీఠాధిపతి సయ్యద్ షాహమీర్ ఖాద్రి, మౌలానా సమీవుల్లా కాసిం, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు కె ఎస్ బహావుద్దీన్, కౌన్సిలర్లు, ముస్లిం మైనార్టీ సోదరులు మహబూబ్ బాషా, సి ఏ ఇస్మాయిల్, నౌషాద్, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.





## పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు గోబ్రే నాయక్‌కు ఘన సన్మానం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో బాపూజీ మునిసిపల్ ప్రాథమిక పాఠశాల నందు గత 13 సంవత్సరాలుగా ఆ పాఠశాలలో పది మంది విద్యార్థుల నుండి నేడు 65మంది విద్యార్థులు వరకు కృషిచేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన ఎం గోబ్రే నాయక్ కు అలాగే పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయునీ ముబీనకు తోటి ఉపాధ్యాయులు వార్డ్ ప్రజలు వారి సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించారు. ఏం గోబ్రే నాయక్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగేంద్రమ్మ, వార్డు ఇంచార్జ్ శశికళ, పాఠశాల ప్రధానోపాధ్యాయుని రామ తులసి, మరియు ఉపాధ్యాయులు కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## అన్ని డీలర్ షిప్‌లలో టొయోట సర్వీస్ క్యాంపెయిన్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అద్భుతమైన ఈ టొయోట సర్వీస్ క్యాంపెయిన్ ద్వారా టైర్, బ్యాటరీ పరీక్షతో 20 పాయింట్లు ఉచిత వాహన తనిఖీ, లేబర్ చార్జీలపై 10 శాతం వరకు తగ్గింపు, టి గ్లోస్ మాన్సూన్ కేర్ ప్యాకేజీ పై 10 శాతం తగ్గింపు, ఇంటీరియర్ క్లీనింగ్, విండ్ షీల్డ్ పాలిష్, హెడ్ లాంప్ పునరుద్ధరణ, వాసన తటస్థీకరణ కలిగి ఉంటుంది. వర్షాకాలంలో సరైన దృశ్య మానస పరిశుభ్రత సౌకర్యాన్ని నిర్ధారిస్తుంది. టైర్లు, బ్యాటరీలపై ఆకర్షణీయమైన ఆఫర్లు ఉన్నట్లు సంస్థ ప్రతినిధి వాయిస్ లైన్ సిద్దామని తెలిపారు. కస్టమర్ ఫస్ట్ విధానం ద్వారా టొయోట సర్వీస్ క్యాంపెయిన్ ప్రారంభించడం పట్ల తాము ఎంతో సంతోషంగా ఉన్నామన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లాల టొయోట కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రెగ్యులర్ ఎమ్మార్వోను నియమించండి

### సిపిఐ నాయకులు తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా.



.కూడేరు. మేజర్ న్యూస్: కూడేరు మండలానికి రెగ్యులర్ ఎమ్మార్వోని నియమించాలని గురువారం సి.పి.ఐ.ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న సీపీఐ జిల్లా సమితి సభ్యులు బి కేశవరెడ్డి మాట్లాడుతూ. రెగ్యులర్ తాసిల్దార్లేకపోవడం. రైతులు విద్యార్థులు తదితరులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ఎమ్మార్వోని. నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి. మల్లికార్జున సీనియర్ నాయకులు. పెరుగు సంగప్ప రమణ. శ్రీరాములు. మంచినీళ్ల వరప్రసాద్ పాల్గొన్నారు

## జకీఉల్లా, రహంతుల్లా కుటుంబానికి రాజకీయంగా అవకాశం కల్పిస్తాం..

### భరోసా ఇచ్చిన నారా లోకేష్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జకీవుల్లా, రహంతుల్లా కుటుంబానికి రాజకీయంగా అవకాశం కల్పిస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. గురువారం రహంతుల్లా కుమారుడు అరాఫత్, జగివుల్ల తనయుడు అర్షదుల్లా, అల్లుడు హిమాయత్ తుల్లా మర్యాదపూర్వకంగా మంత్రి నారా లోకేష్ ని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతో మీ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని, తప్పకుండా న్యాయం చేస్తానని భరోసా ఇవ్వడంతో వారు లోకేష్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు.

## హిందూపురంలో యాంటీ డ్రగ్స్ భారీ ర్యాలీ




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంలో భాగంగా యాంటీ డ్రగ్స్ నిర్మూలనపై గురువారం పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్ ర్యాలీ కార్యక్రమం చిన్న మార్కెట్ నుండి ప్రారంభమై మెయిన్ బజార్, గాంధీ సర్కిల్, నాలుగు సింహాల యన్ టి ఆర్ విగ్రహం, అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. యువత మేలుకో, భవితను మలచుకో, డ్రగ్స్ ను వదులుకో అని డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, హిందూపురం పోలీస్ శాఖ, ఎక్సైజ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థిని విద్యార్థులు, ప్రజా సంఘాలు, పెద్ద సంఖ్యలో ప్రజలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

## సజావుగా సర్వసభ్య సమావేశం..




**రాప్తాడు మేజర్ న్యూస్** :మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం సజావుగా జరిగింది. గురువారం ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, జడ్పిటిసి పసుపుల హేమావతి హాజరయ్యారు . ఈ సందర్భంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు జరిగిన అభివృద్ధి పనులను, సమస్యలను, జరగాల్సిన పనులను వివరించారు .అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి పర్యవేక్షించాలని సూచించారు . రెవెన్యూ సమస్యలపై తాసిల్దార్ విజయకుమార్ మాట్లాడుతూ రీ సర్వే మండలంలో జరుగుతున్నడంవల్ల భూములపై ఎల్ పి నెంబర్ ఒకే సర్వే నెంబర్ కు ఇవ్వడం వల్ల భూమి ఎక్కువగా చూపించడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు తల్లికి వందనం అందలేని వారు ఉన్నారని అందువల్ల రిసర్వ్ జరిగే గ్రామాల్లోని రైతులు సెంట్లలో తేడా ఉంటే సర్దుకుపోయి సమస్యలు పరిష్కరించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామాంజనేయులు ,వరలక్ష్మి, సర్పంచులు తిరుపాల్, సీనయ్య ,ఉజ్జినప్ప, నరేష్ , లక్ష్మీదేవి , ఎంపీటీసీలు జాఫర్, రవి అన్ని శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు .

## రూట్స్ పబ్లిక్ స్కూల్‌లో పుస్తకాలు నిల్వ ఉన్న గదులు సీజ్..

### – అఖిల భారతీయ విద్యార్థి పరిషత్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగర సమీపంలోని సిండికేట్ నగర్ లో ఉన్న రూట్స్ పబ్లిక్ స్కూల్ లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలో పుస్తకాల విక్రయం జరుగుతుండటంతో ఏబీవీపీ నాయకులు అక్కడికి వెళ్లి అడ్డుకొని డీఈవో కి సమాచారం అందజేయడంతో పుస్తకాలు నిల్వ ఉన్న గదులను డీఈవో కార్యాలయ సిబ్బంది నాగరాజు, లక్ష్మీనారాయణ సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం పట్టణం, పరిసర ప్రాంతాలలో ఏ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి పుస్తకాలు విక్రయించిన ఆ విక్రయాన్ని అడ్డుకొని బట్టబయలు చేసి విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి అటువంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ఆందోళనలు రాస్తారోకలు, నిర్వహిస్తామని అలుపెరుగని పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విజయ్, భరత్ రెడ్డి, ధోనీ తదితరులు పాల్గొన్నారు.